జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 105 విశాఖపట్నం | గురువారం 22 డిసెంబరు 2022 | 8 పేజీలు | వెల : 5.00




# డిజిటల్ విప్లవానికి శ్రీకారం

## పిల్లల భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దేలా ప్రభుత్వం అడుగులు వేస్తుంది: వైఎస్.జగన్



యడ్లపల్లి (బాపట్ల) : ఏపి ముఖ్యమంత్రి వైఎస్.జగన్ తన పుట్టినరోజున బాపట్ల జిల్లా చుండూరు మండలం యడ్లపల్లిలో పర్యటిస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో... జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్ట బందోబస్తు చేపట్టింది. ఒక అదనపు ఎస్పీ, ఏడుగురు డీఎస్పీలు, 30 మంది సీఐలు, 80 మంది ఎస్సైలు, 50 మంది మహిళా కానిస్టేబుళ్లు, మరో 890 మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులతో కలిపి మొత్తం 1,050 మంది సిబ్బందితో కట్టుదిట్ట చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.మహేష్, డీఎస్పీలు టి.మురళీ కృష్ణ, ఎ.శ్రీనివాసరావు, పి.శ్రీకాంత్, ఏఆర్ డీఎస్పీ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.బుధవారం ఉదయం యడ్లపల్లికి విచ్చేసిన సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. దారిపొడవునా పూలు జల్లుతూ హారతులు పడుతూ పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. యడ్లపల్లిలోని ఆలపాటి వెంకట రామయ్య జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభా వేదికపై ముఖ్యమంత్రి వైఎస్.జగన్ ప్రసంగించారు. సిఎం జగన్ చేతులమీదుగా ఎనిమిదో తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో ఉన్న ట్యాబ్‌లను పంపిణీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,18,740 ట్యాబ్‌లను ప్రభుత్వం పంపిణీ చేయనుంది.సభా వేదికపై మంత్రి బత్స సత్యనారాయణ, మంత్రి వేరుగ నాగార్జున ప్రసంగించారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ.. ఆర్థిక స్తోమత వల్ల పిల్లలను చదివించుకోలేని తల్లిదండ్రుల బాధలను చూశానని, తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గమని అన్నారు. పిల్లల భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దేలా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విప్లవానికి శ్రీకారం చుట్టామన్నారు. సమాజంలో ఉన్న అంతరాలు తొలగాలని, పేద విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ విద్య అందకూడదనే పెత్తందారీ భావజాలం చూసి బాధ వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందించే చదువులో సమానత్వం ఉండాలన్నారు. మంచి విద్యా విధానంతో పిల్లల తలరాతలు మారతాయని, భావి తరాల పిల్లల భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యమని చెప్పారు. చదువులో సమానత్వం ఉంటేనే ప్రతి కుటుంబం అభివృద్ధి చెందుతుందని సిఎం జగన్ పేర్కొన్నారు. ట్యాబ్‌లలలో బైజూస్ కంటెంట్ అప్‌లోడ్ చేసి అందిస్తున్నామన్నారు. రూ.686 కోట్ల విలువైన 5,18,740 ట్యాబ్‌లు ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. నెట్‌తో సంబంధం లేకుండా పాఠ్యాంశాలు చూసే వెసులుబాటు కల్పిస్తున్నామన్నారు. ఏటా 8వ తరగతిలోకి వచ్చిన విద్యార్థులందరికీ ట్యాబ్‌లు అందిస్తామని చెప్పారు. ట్యాబ్‌ల ద్వారా విద్యార్థులకు సులువుగా పాఠాలు అర్థమవుతాయని, అందుకు అనుగుణంగానే కంటెంట్ ఉంటుంది అని సిఎం జగన్ తెలిపారు.

# ఏపీలో కరోనా హెచ్చరికలు..



అమరావతి: ప్రపంచదేశాలలో కరోనా కేసులు పెరుగుతున్న వేళ కేంద్ర ఆరోగ్య శాఖ జారీ చేసిన కరోనా హెచ్చరికలతో తెలుగు రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్‌లో నమోదవుతోన్న కోవిడ్ 19 కేసులపై రాష్ట్ర అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. కేంద్ర జారీ చేసిన ఆదేశాలు, సూచనలను పాటిస్తూ.. నమోదయిన కేసులపై అనుమానం ఉన్నవాటిని జీనోమ్ సీక్వేన్సీకి పంపుతున్నారు. చాలా మందిని పోస్ట్ కోవిడ్ సమస్యలు వేధిస్తున్నాయని రాష్ట్ర అధికారులు చెబుతున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో మొదటి కేసు నమోదు అయిన నాటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 23.5 లక్షల మంది ఈ మహమ్మారి బారిన పడ్డారు. వారిలో సుమారు 14,733 మంది కరోనా కారణంగా మరణించారు.అయితే మన పక్కనే ఉన్న చైనా, ఇంకా బ్రెజిల్, అమెరికా, జపాన్, దక్షిణ కొరియా తదితర దేశాలలో కరోనా కేసులు పెరుగున్న నేపథ్యంలో కేంద్రం కోవిడ్ హెచ్చరికలను జారీ చేసింది. ఈ మేరకు కరోనాపై దృష్టి సారించాలని దేశంలోని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలను కేంద్ర ఆరోగ్య శాఖ ఆదేశించింది. కాగా, దేశంలో ఆరోగ్య వ్యవస్థ పటిష్టంగా ఉందని, దేశ ప్రజలు ఆందోళన చెందనవసరం లేదని నీతి అయోగ్ కోవిడ్ 19 వర్కింగ్ చైర్మన్ ఎన్‌కే అరోరా తెలిపారు. ఇంకా మన దేశంలో రోగనిరోధక శక్తి కలిగినవారే ఎక్కువగా ఉన్నారని, ఒక వేళ కరోనా వ్యాపించిన ప్రభుత్వం దగ్గర ప్రభావవంతమైన టీకాలు ఉన్నాయని పేర్కొన్నారు.

# జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారంతో 50వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌కు సోషల్ మీడియా వేదికగా ప్రముఖులు, రాజకీయ నాయకుల నుంచి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. సీఎం జగన్ జన్మదినాన్ని పురస్కరించుకుని.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని ఆకాంక్షిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ట్విట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.


ఏపీ సీఎం వైఎస్ జగన్ నేడు 50వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌కు విపక్ష టీడీపీ నేత చంద్రబాబు, జనసేన పార్టీ చీఫ్ పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. "బర్త్ డే గ్రీటింగ్స్ టు వైఎస్ జగన్" అంటూ చంద్రబాబు విషెస్ తెలిపారు. అటు, పవన్ కళ్యాణ్ ఓ ప్రకటన చేశారు. "ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు" అంటూ తన ప్రకటనలో పేర్కొన్నారు. "ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నాను" అని తెలిపారు.



## కొవిడ్‌పై ఆందోళన వద్దు.. రాకపోకలపై ఆంక్షలు లేవ్ : కేంద్రం

న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో కొవిడ్ పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వం బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించింది. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ నేతృత్వంలో ఉన్నత స్థాయి సమీక్ష జరిగింది. పలుదేశాల్లో కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని కేంద్రం సూచించింది. రద్దీగా ఉండే ప్రాంతాల్లో మాస్కులు ధరించాలని కోరింది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేసింది. ఎలాంటి భయాందోళనకు గురవాల్సిన అవసరం లేదని, విదేశాల నుంచి రాకపోకలపై ప్రస్తుతానికైతే ఎలాంటి ఆంక్షలు లేవని కేంద్రం స్పష్టం చేసింది.ప్రస్తుతం దేశంలో కొవిడ్ కేసులు అదుపులోనే ఉన్నాయని, క్రియాశీల కేసులు ఐదువేలకు దిగువనే ఉన్నాయని వివరించింది. చైనా, జపాన్, దక్షిణ కొరియా, బ్రెజిల్, అమెరికాల్లో దేశాల్లో కొవిడ్ కేసులు విపరీతంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికాలో కొవిడ్ కేసుల సంఖ్య మొత్తం 10కోట్లు దాటిందని కేంద్రం వివరించింది. ఇదిలా ఉండగా.. ఆయా దేశాల్లో కొవిడ్ తీవ్రరూపం దాల్చుతున్న నేపథ్యంలో రాష్ట్రాలను కేంద్రం హెచ్చరించిన విషయం తెలిసిందే.

# రుషికొండ తవ్వకాలపై త్వరలో కమిటీని నియమిస్తాం : హైకోర్టు



అమరావతి : విశాఖపట్నంలోని రుషికొండ తవ్వకాల అంశంపై టీడీపీ ఎమ్మెల్యే రామకృష్ణబాబు, జనసేన కార్పొరేటర్ మూర్తియాదవ్ దాఖలు చేసిన పిటిషన్‌లపై హైకోర్టులో బుధవారం జరిపింది. అక్రమ తవ్వకాలపై నిగ్గు తేల్చేందుకు హైకోర్టు ఆదేశాల మేరకు కేంద్రం వేసిన కమిటీలో ముగ్గురు రాష్ట్ర ప్రభుత్వ అధికారులను నియమించించడం పిటిషనర్ల తరపు న్యాయవాదులు గత విచారణ సందర్భంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నియామకాలు కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. ఈ క్రమంలోనే అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్రాన్ని గతంలోనే హైకోర్టు ఆదేశించింది. దీంతో ఏపీ ప్రభుత్వ అధికారులు నియామకాన్ని సమర్థిస్తూ కేంద్రం ఆఫిడవిట్ దాఖలు చేసింది. ఈ క్రమంలోనే రాష్ట్రంతో కేంద్రం చేతులు కలిపినట్టుగా కనిపిస్తోందని హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. పిటిషనర్ల అభ్యంతరాలను ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిని హైకోర్టు ప్రశ్నించింది. ఈ క్రమంలోనే పిటిషన్‌పై విచారణ జరిపి తామే కమిటీని నియమిస్తామని హైకోర్టు పేర్కొంది. కేంద్రం ఏర్పాటు చేసిన కమిటీపై అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని పిటిషనర్ల తరపు న్యాయవాదులను హైకోర్టు ఆదేశించింది. ఇందుకు సంబంధించి తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది.

# నాలుగు నెలల క్రితం బీజేపీకి చేవ చచ్చిందా..?: తేజస్వి యాదవ్



పట్నా: దేశంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ)పై రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) అగ్ర నాయకుడు, బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్.. మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం బీజేపీ నేతల ఇండ్లలో కుక్క కూడా చావలేదని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే రాజస్థాన్‌లో చేసిన వ్యాఖ్యలపై.. కేంద్ర మంత్రులు, బీజేపీ నేతలు పార్లమెంట్‌లో గగ్గోలు పెట్టారు.ఆ సందర్భాన్ని ఉద్దేశించి బీజేపీపై తేజస్వి ప్రశ్నల వర్షం కురిపించారు. నిన్న (మంగళవారం) కేంద్రమంత్రి నిత్యానంద రాయ్ బీజేపీ పాలిత రాష్ట్రాలే నెంబర్ వన్ స్థానంలో ఉన్నాయంటూ చేసిన అబద్ధపు వ్యాఖ్యలపై పార్లమెంట్‌లో ఎవరూ ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. తాము రాష్ట్రంలో 75,500 ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే ఎవరూ ఎందుకు మాట్లాడరని నిలదీశారు.అదేవిధంగా బీహార్‌లో కల్తీ మద్యం సేవించి 70 మందికిపైగా మరణించిన ఘటనపై బీజేపీ నేతలు చేస్తున్న రాద్ధాంతం మీద కూడా తేజస్వి యాదవ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీహార్ కల్తీ మద్యం మరణాల గురించి మాట్లాడుతున్న బీజేపీ.. నాలుగు నెలల క్రితం జరిగిన కల్తీ మద్యం మరణాల గురించి ఎందుకు మాట్లాడలేదని, అప్పుడు బీజేపీ చేవ చచ్చిందా..? తేజస్వి ప్రశ్నించారు.గత జూలైలో గుజరాత్‌లో కల్తీ మద్యం సేవించి 40 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన ఘటనను ఉద్దేశించి తేజస్వి యాదవ్ పై వ్యాఖ్య చేశారు. గుజరాత్‌లో కల్తీ మద్యం మరణాలపై మాట్లాడని బీజేపీ నేతలు, బీహార్‌లో కల్తీ మద్యం మరణాలపై రభస చేయడాన్ని ఆయన తప్పుపట్టారు.



# విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం: జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా



మచిలీపట్నం టౌన్ : డిసెంబర్ 21: ప్రజాపాలన :విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టి విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని కృష్ణా జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం కౌతవరం గ్రామంలో శ్రీ కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని తెలియ చెప్పడానికి ఈ కార్యక్రమం ఒక గొప్ప ఉదాహరణ అని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి తన జన్మదినోత్సవాన్ని విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణం కోసం జరుపుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. తాము చదువుకునే రోజుల్లో పాఠ్యపుస్తకాలే సరిగ్గా అందుబాటులో లేక ఎంతో ఇబ్బందులు పడేవారమన్నారు. నేడు పేద విద్యార్థులకు సైతం డిజిటల్ విధానంలో విద్యను అందుబాటులోకి తెస్తూ, తరగతి గదుల్లో చెప్పే పాఠాలను ఇళ్లకు వెళ్లాక కూడా పిల్లలు మరింత క్షుణ్ణంగా, సులభంగా నేర్చుకునేందుకు వీలుగా బైజూస్ కంటెంట్ తో కూడిన ట్యాబ్లు ఉచితంగా పంపిణీ చేయడం రాష్ట్ర చరిత్రలోనే ఎంతో విప్లవాత్మకమైన పరిణామం అన్నారు. స్కూళ్ళలో ఇంటర్నెట్ సౌకర్యం.. ఇంటి వద్ద ఇంటర్నెట్ "సౌకర్యం లేని విద్యార్థులకు ఆఫ్ లైన్ లో కూడా ఎక్కడైనా, ఎప్పుడైనా పాఠ్యాంశాలు అందుబాటులో ఉండేలా 8, 9 తరగతుల కంటెంట్ మెమొరీ కార్డు ద్వారా ట్యాబ్ లలో సంక్షిప్తపరిచే విధానం అద్భుతమని అన్నారు. అనంతరం పదిమంది విద్యార్థిని విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేశారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి వందేమాతరం గీతాలపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఆర్డిఓ పద్మావతి సమగ్ర శిక్ష అధికారి శ్రీకాంత్, ఎంపీడీవో దారపు శ్రీనివాసరావు, తాహిసిల్దార్ రెహమాన్, మండల విద్యాశాఖ అధికారి కే టి వి సుబ్రమణ్యం, కౌతవరం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బీవీఎన్ఎల్ పద్మావతి, ఎంపీపీ కొడాలి సురేష్, ఎంపీటీసీ దుర్గ, చినగొన్నూరు సర్పంచ్ కోటప్రోలు నాగు, బాడిగ భాస్కరరావు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ మిడ్ టౌన్ వారి సౌజన్యంతో ఉచిత దంత పరీక్షలు




విజయవాడ,ప్రజాపాలన: 50 సంవత్సరాలు పైబడినవారందరికీ రోటరీ మిడ్ టౌన్ వారి సౌజన్యంతో ప్రతి గురువారం ఉదయం 9 గం.ల నుండి సా. 5 గం.ల వరకు 2023 జూన్ నెలాఖరు వరకు బి.ఆర్.టి.ఎస్. రోడ్లోని స్వర సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ నందు ఉచిత దంత పరీక్షల సౌకర్యం కలగజేస్తున్నట్లు రోటరీ మి డ్ టౌన్ అధ్యక్షులు మాగంటి కృష్ణ ప్రభు పేర్కొన్నారు. నేడు జరిగిన కార్యక్రమంలో దంతాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంలో పోస్టర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో స్వర సూపర్ స్పెషాలిటీ మేనేజింగ్ డైరెక్టర్, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ జి. అ వినాష్, హాస్పిటల్ సిఈవో డాక్టర్ వి. వెంకట్, ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.వి. కృష్ణ చై తన్య తదితరులు పాల్గొన్నారు. హెల్తీ టీత్... హ్యాపీ స్మైల్స్ నినాదంతో ప్రజలందరికీ అవగాహన కల్పిం చడం, అందరికీ ఆధునిక దంత వైద్య చికిత్సలు అందించడం ప్రధాన కర్తవ్యంగా తెలిపారు. ఈ వైద్య సేవలు 50 సంవత్సరాలు పైబడిన వారందరికి ప్రతి గురువారం ఉచిత ఓపి సౌకర్యం తన వంతు సహాయార్థం అందిస్తున్నట్లు తెలిపారు. హెల్ప్ లైన్ 83414 43577, 95318 27999 నెంబర్లనందు సంప్రదించగలరని తెలిపారు.

## రెవెన్యూ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 21: స్థానిక ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భవనంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ జేఏసీ రాష్ట్ర చైర్మన్ వి.ఎస్ దివాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ తదితరులు ఎంతో అభిమానంగా జగనన్న జన్మదిన వేడుకను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. వీరు ఇంత ఘనంగా నిర్వహించడానికి కారణం ఉద్యోగ భద్రత కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి అభిమానం తెలుపుకుంటూ ఆనందంగా జరుపుకుంటున్నారు అన్నారు. సుమారు లక్ష ఇరవై వేల మందికి గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగాలు కల్పించడం, సుమారు నాలుగువేల మందికి గ్రామ రెవెన్యూ సహాయకులుగా, గ్రామ రెవెన్యూ అధికారులుగా, పదవున్నతులు కల్పించడం, గ్రామ రెవెన్యూ అధికారులకు సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పించడం, అన్ని తరగతుల ఉద్యోగులకు పదోన్నతి కల్పించడం, తదితర విషయాలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్నడూ లేని విధంగా జగన్మోహన్ రెడ్డి భరోసా ఇవ్వటంతో సొంత అన్నగా భావిస్తూ ఆయన జన్మదిన వేడుక నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా మరోసారి జగన్ కి కృతజ్ఞతలు తెలిపారు ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంతో జీవించాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జేఏసీ కో చైర్మన్ ఎస్. వెంకటరమణ, గీత ఫౌండేషన్ చైర్ పర్సన్ వి.ఎస్.గీత తదితర వార్డు గ్రామ సచివాలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

**వైసిపి రాష్ట్రకార్యదర్శి డాక్టర్.అమృతపాణి, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు**



చీరాల, డిసెంబర్ 21, ప్రజాపాలన : పేదల పక్షపాతి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అని, దేశానికే ఆదర్శంగా తన పథ కాల ద్వారా నిలుస్తున్నాడని, గడప గడపకు ప్రభుత్వ పథకాలు తీసుకెళ్లే విధంగా, గ్రామ సచివాలయాలు నిర్మించి, వాలంటీర్ వ్యవస్థ ద్వారా, ప్రతి ఇంటికి సంక్షేమాన్ని తీసుకెళ్లిన ఘనత, బహుశా భారతదేశంలోని,అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన ఘనత కూడా, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని,వైఎస్సార్ సిపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్.వరికూటి అమృత పాణీ, మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు లు అన్నారు.వైఎస్సార్ సీపీ అధినేత, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి , చీరాల వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ ల సంయుక్త ఆధ్వర్యంలో, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు మరియు వైస్ చైర్మన్ జైసన్ బాబు అధ్యక్షతన, చీరాల గడియార స్తంభం సెంటర్లోని, స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, పూలమాలలు వేసి, పాలతో అభిషేకం చేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను,ఘనంగా నిర్వహించారు. శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ తాడివలస దేవరాజు, మాజీ సర్పంచ్ చుండూరు వాసు మరియు ఇతర నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టాక ప్రభుత్వం విద్య, వైద్యం పై దృష్టి సారించి, పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. నాడు – నేడు ద్వారా, ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ చేకూర్చిన ఘనత, జగన్మోహన్ రెడ్డికే చెందుతుందన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా, పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ,నాణ్యమైన వైద్యాన్ని, పేదలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో చీరాల మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీని వాసరావు, వైస్ చైర్మన్ బోనిగల జైసన్ బాబు,కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరు వాసు, గవిని శ్రీనివాసరావు, మల్లి రామకృష్ణ, కొండ్రు బాబ్జీ, కట్టా చంద్ర, కాగితాల ప్రకాష్, దామర్ల శ్రీకృష్ణ , ఖాబిర్, బుర్ల మురళీకృష్ణ, మించాల సాంబశివరావు, బత్తుల అనిల్, కంపా అరుణ్, ఎబినేజర్, కీర్తి వెంకట్రావు, ఉల్లిపాయల సుబ్బయ్య , శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ యం.డి.డాక్టర్ తాడివలస దేవరాజు, సుభాని, అరుణ్, వాసి మళ్ల బ్రదర్స్, గోసాల అశోక్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆహార, వాణిజ్య ఉత్పత్తుల వినియోగంలో అప్రమత్తత అవసరం



చీరాల, డిసెంబర్ 21, ప్రజాపాలన : వినియోగదారులు కల్తీ వస్తువులు వాడటం వలన, ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని, అలాగే నాణ్యత లోపించిన వస్తువులు వాడటం వల్ల, ఇబ్బందులు పడాల్సి వస్తుందని, వై ఏ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా క్టర్ సిహెచ్.వి.రమణమ్మ అన్నారు. డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ సెల్ ఆధ్వర్యంలో, కామర్స్ శ్రీనివాసరావుగా విద్యా ర్థులు పిలుచుకునే అధ్యాపకులు యార్లగడ్డ శ్రీనివాసరావు పర్యవేక్షణలో, ఆహార వాణిజ్య ఉత్పత్తులపై, వినియోగదా రులకు అవగాహన కల్పిం చేందుకు, ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ అందరినీ అలరించింది. ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ డాక్టర్ రమణమ్మ మాట్లాడుతూ, ఆహార, వాణిజ్యఉత్పత్తులలో కల్తీ ఉన్నవి, లేనివి, కల్తీ కలిసిందో,లేదో, ఎలా తెలుసుకోవచ్చో, అత్యంత చక్కగా వివరించేలా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి, నిర్వహించిన తీరు అభినందనీయమని, నిర్వాహకులు యార్లగడ్డ శ్రీనివాసరావు ను, సహకారం అందించిన అధ్యాపక సిబ్బందిని ప్రశంసిం చారు. వీక్షకులకు అర్థమయ్యేలా వివరిస్తున్న విద్యార్థినులను అభినందించారు. ఏది నకిలీదో, ఏది నిజమైనదో,గుర్తించే విధానాన్ని, విద్యార్థి నులు వివరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. అంతేకాకుండా ఎంతో సవివరంగా, కల్తీ వస్తువులు వాడటం వల్ల జరిగే నష్టాలను కూడా, విద్యార్థినులు వివరించినతీరు, అలా వారిని తీర్చిదిద్దిన కామర్స్ శ్రీనివాసరావు ను,మెచ్చుకోవాల్సిందే. కార్యక్రమంలో అధ్యాపకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, ఐ కేసీ కోఆర్డినేటర్ రత్నేశ్వర రావు, భాగ్యలక్ష్మి, వేళాంగిణి, మీనా తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి విజ్ఞాన్ మంథన్ పోటీల్లో రాష్ట్రస్థాయి కి పేరాల హైస్కూల్ విద్యార్థులు

**వివిఎం 2022- 23 పరీక్షలలో, రాష్ట్ర స్థాయికి ఎన్నికైన పేరాల హైస్కూల్ విద్యార్థులు**



చీరాల, డిసెంబర్ 21, ప్రజాపాలన : పేరాల ఆంధ్ర రత్న మునిసిపల్ హైస్కూల్ విద్యార్థులు, కేంద్ర ప్రభుత్వ సంస్థలైన విజ్ఞాన ప్రసార్ , ఎన్సీఈఆర్టీ మరియు విజ్ఞాన భారతి వారిచే, గత నెల 27వ తేదీ నిర్వహించిన జాతీయ ప్రతిభాన్వేషణ పరీక్ష విద్యార్థి విజ్ఞాన్ మంథన్ (వివిఎం) నందు, ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎన్నికయ్యారని, ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్ తెలిపారు.రాష్ట్ర స్థాయికి ఎన్నికైన విద్యార్థులు అచ్యుత సోమనాథ్ ,దిడ్ల మనోజ్ లని, పాఠశాలలో జరిగిన సమావేశంలో అభినందించా రు.వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో, వీరు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ కో ఆర్డినేటర్ పవని భానుచంద్ర మూర్తి , పాఠశాల ఉపాధ్యా యునీ, ఉపాధ్యా యులు కె.రాజేంద్ర ప్రసాద్, వై.గాంధీ , శ్రీనివాసులు, వెలు గొండా రెడ్డి, కృష్ణ మోహన్, ప్రసన్న కుమారి, సుశీల తదిత ర ఉపాధ్యాయ సిబ్బంది,విద్యా ర్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పండుగ సమయంలో బంధువుల ఇంటికి వెళ్లేవారు వారి యొక్క వివరాలను పోలీసులకు తెలియపరచవలెను



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.రానున్న క్రిస్మస్,నూతన సంవత్సర, సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని జగ్గంపేట మండల పరిధిలోని ప్రజలు ఎవరైనా ఇల్లు విడిచి వారి యొక్క బంధువుల ఇంటికి కుటుంబ సమేతంగా వెళ్లేలా ఉంటే ముందుగా వారి యొక్క వివరాలను స్థానిక వాలంటరీ ద్వారా మహిళా పోలీసులకు తెలియజేయాలని జగ్గంపేట ఎస్సై టీ.రఘునాధరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలను పురస్కరించుకొని ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు వారి యొక్క ఇంటి భద్రత దృష్ట్యా గృహాలకు అన్ని వైపులా తాళాలు వేసుకోవడంతో పాటు వెళ్లేటప్పుడు మహిళా పోలీస్ కు తెలియజేస్తే ఆ ఏరియాలో పోలీస్ నిఘా ఉంచడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. దీంతో మీరు ప్రశాంతంగా మీ యొక్క ఊరి ప్రయాణాలు ముగించుకుని పండుగ జరుపుకోవచ్చు నన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం




మచిలీపట్నం టౌన్ : డిసెంబర్ 21: ప్రజాపాలన:మచిలీపట్నం బుధవారం సుకర్లబాద్ పదవ వార్డ్ యాదవుల వీధి మోడే నారాయణ ఇంటి లో అగ్నిప్రమాదం జరిగింది. ఒక్కసారిగా ఇంటిలో మంటలు చెలరేగాయి. భయాందోళనతో కుటుంబసభ్యులు బయటకు పరుగులు తీశారు. ఆ సమయంలో ఇంటిలో పిల్లలు లేకపోవటం పెనుప్రమాదం తప్పింది. ఒక్కసారిగా ఇళ్లంతా పొగ కమ్ముకుంది. ఇంటిలో సామానులు అగ్నికి ఆహుతయ్యాయి. చుట్టుపక్కలవారు ఫైర్ స్టేషన్ కి ఫోన్ చేయగా వెంటనే ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. అగ్నిప్రమాదానికి గల కారణం వాటర్ హీటర్ గా గుర్తించారు. దాదాపు పది లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని కుటుంబ సభ్యులు వాపోయారు. కష్టపడి సంపాదించిన ఆస్తి అగ్నికి ఆహుతి అయ్యిందని కన్నీటిపర్యంతమయ్యారు.

**అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన పేర్ని కిట్టు**

నగరంలోని పదవ వార్డ్ కార్పొరేషన్ పరిధిలో అగ్ని ప్రమాదం జరిగిందని విషయం తెలుసుకున్న వెంటనే యువ నాయకుడు పేర్ని కిట్టు, నగర మేయర్ మోక వెంకటేశ్వరమ్మ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కన్నీటిపర్యంతమైన కుటుంబసభ్యులను ఓదార్చారు. కష్ట సమయంలోనే మరింత ధైర్యంగా ఉండాలని నారాయణ ను కోరారు.

## బిసి కులాలను ప్రోత్సహించండి అంటున్న బలివాడ శివకుమార్ పట్నాయక్



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: బీసీ కులస్తులకు బీసీ నాయకులకు నమస్కారం?? భారతీయ జనతా పార్టీ బీసీలను ఎంత గౌరవిస్తుంది అంటే భారతీయ జనతా పార్టీ నుండి ప్రధానమంత్రి అభ్యర్థిగా నరేంద్ర మోడీ ఒక బీసీ కులస్తుడైనటువంటి వ్యక్తిని ప్రధానమంత్రి చేయగలిగిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ మిత్రులారా బీసీల రాజ్యాంగం కోసం బీసీల చైతన్యం కోసం మనం నిరంతరం కృషి చేస్తున్నాం నేను ఈరోజు మీకు ఒక అప్పీల్ చేస్తున్నాను భారతీయ జనతా పార్టీ ఒక ప్రధానమంత్రిని బీసీ ఇచ్చినప్పుడు మిగతా పార్టీలు బీసీలను ఎందుకు గౌరవించవు ఎందుకు మనల్ని ఒక ఓటర్ లాగా వాడుకుంటారు కావున ఆంధ్రప్రదేశ్ లోని బీసీల కార్పొరేషన్ నుంచి పెట్టి బిసి కుటుంబాలకు గాని బీసీ ప్రజలకు గాని ఇది ఏ మాత్రం ఉపయోగం లేకుండా ఆ పార్టీ తన సొంత కార్యకర్తలకు జీతభత్యాలు ఇవ్వడానికి మరియు వాలంటీర్ లాగా వాడుకోవడానికి తప్ప ఏమైనా ఉపయోగపడిందా అన్నది నా ప్రశ్న మిత్రులారా మీ అందర్నీ పర్సనల్గా నేను కోరడమేమనగా రండి తరలి రండి భారతీయ జనతా పార్టీలో చేరాలి అనుకున్న వారు నన్ను సంప్రదించగలరు ఇట్లు మీ బలివాడ శివకుమార్ పట్నాయక్ ఎన్టీఆర్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు 9290834533బిజెపిలో చేరాలి అనుకుంటే నా నెంబర్ కి ఫోన్ చేయగలరు జై బీసీ జై జై బీసీ బీసీల ఐక్యత వర్ధిల్లాలి అందరూ ఏ పార్టీలో ఉన్న బీసీల కోసం కృషి చేయండి బీసీ కులాలను ప్రోత్సహించండి ఐక్యత వర్ధిల్లాలి.

## జాతీయ రహదారిపై ఢీకొన్న 11 వాహనాలు



చిలకలూరిపేట , ప్రజా పాలన ప్రతినిధి : చెన్నై కలకత్తా జాతీయ రహదారిపై పొగ మంచు కారణంగా ఒకదాన్ని ఒకటి వరుసగా 11 వాహనాలు ఢీకొన్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఈ సంఘటన నాదెండ్ల మండలం గణపవరం పరిధిలో గల ప్రసన్నవంశి స్పిన్నింగ్ మిల్లు సమీపంలో జాతీయ రహదారిపై జరిగింది. సంఘటనపై 108 సిబ్బందికి స్థానికులు సమాచారం అందించటంతో హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది ,స్థానిక పోలీసులు సంఘటనలో స్వల్ప గాయాలైన ప్రయాణికులను చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు..జాతీయ రహదారిపై పూర్తిగా పొగ మంచు కమ్మేయడంతో ఎదురు వాహనాలు కనబడక వాహనాలు వరుసగా ఢీకొన్నాయని తెలిపారు . ఈ సంఘటనలో ఎవరికి ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ,స్వల్ప గాయాలు అయిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కొరకు తరలించినట్లు తెలిపారు .జాతీయ రహదారిపై ఈ సంఘటన వలన సుమారు మూడు కిలోమీటర్ల వరకు ట్రాఫిక్ జామ్ అయింది .సంఘటనలో స్వల్పంగా ధ్వంసమైన వాహనాలను క్రేన్ సహాయంతో రహదారిపై ఉన్న వాహనాలను ప్రక్కకులాగి ట్రాఫిక్ సమస్య లేకుండా వాహన రాకపోకలు యధావిధిగా కొనసాగేందుకు పోలీసులు సహకరించారు .

## ఎట్టకేలకు కేసు నమోదు చేసిన చేబ్రోలు పోలీసులు



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి: ప్రియుడి చేతిలో మోసపోయి అతని తల్లితండ్రుల, మరిది వేధింపులకు గురై మానసిక వేదనకు లోనైన బాధితురాలు ఫిర్యాదును చేబ్రోలు పోలీసులు ఎట్టకేలకు స్వీకరించి నిందితులకు వ్యతిరేకంగా కేసు నమోదు చేయడం జరిగింది. గత సెప్టెంబర్ లో రాజమండ్రి లాలాచెరువు హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన ఎలుగుబంటి వీరబాబు ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి లైంగికంగా వాంఛ తీర్చుకొని తర్వాత మొఖం చాటేసిన క్రమంలో చేబ్రోలు పోలీస్ ల కౌన్సిలింగ్ తో పెళ్లి చేసుకున్నాడు ఉంగుటూరు గ్రామంలో కొంతకాలం పాటు కాపురం చేసిన సంగతి విధితమే తరువాత వీరబాబు అతని తల్లిదండ్రుల మాటలు నమ్మి పెళ్లి చేసుకున్న ముత్యాలమ్మను వదిలేసి పరారైన సంగతి తెలిసిందే. దీనిపై ముత్యాలమ్మ ను వీరబాబు తల్లిదండ్రులు లోవ లక్ష్మి, బాబి, మరిది అమర ప్రభులు ముత్యాలమ్మలను తిట్టి, కొట్టి గాయపరిచిన సంగతి తెలిసిందే. దీనిపై బొమ్మూరు, చేబ్రోలు పోలీస్ స్టేషన్లలో కేసు నమోదు చేయడానికి తిరస్కరించగా, దీనిపై మీడియాలో వార్త కథనాలు వెలువడ్డాయి. అంతేకాకుండా చేబ్రోలు పోలీస్ స్టేషన్ ఎదుట బాధితురాలు నిరసన వ్యక్తం చేయడానికి సిద్ధపడిన తరుణంలో చేబ్రోలు పోలీసులు ఎట్టకేలకు ముత్యాలమ్మ పిర్యాదు ను స్వీకరించారు. నిందితులపై 498 %ూ% సెక్షన్ కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే నిందితులను ఇంతవరకు అరెస్టు చేయకపోవడంపై బాధితురాలు, మహిళా సంఘాలు పోలీసులు తీరును విమర్శిస్తున్నాయి.

## అభివృద్ధి ప్రదాత సీఎం జగన్



రాజమహేంద్రవరం, ప్రజా పాలన ప్రతినిధి:రాష్ట్ర అభివృద్ధి ప్రదాత సీఎం జగన్ మోహన్ రెడ్డి అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత టి.కె.విశ్వేశ్వరరెడ్డి ప్రశంసించారు.సీఎం జగన్ మోహన్ రెడ్డి 50 పుట్టినరోజు వేడుక సందర్భంగా బుధవారం స్థానిక పుష్కరాల రేవులో గోదావరి మాత విగ్రహం సన్నిధిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన కేకు కోసి, పంచిపెట్టారు.ప్రియతమ ముఖ్యమంత్రి నిండు నూరేళ్ళు వర్ధిల్లాలనిఆకాంక్షిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. విశ్వేశ్వరరెడ్డి రెడ్డి సొంతంగా సమకూర్చిన 150 రగ్గులను బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మార్గాని నాగేశ్వరరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి,పాలిక శ్రీను చేతుల పేదలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అనుసరించిన సంక్షేమ పథకాలు ప్రజాభివృద్ధికి దోహదం చేశాయని గుర్తు చేశారు.కరోనా కష్టకాలంలో సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా పేదల ఖాతాలో డబ్బు వేసిన ఘనత,ఉదారత జగన్ కే చెందుతుందని కొనియాడారు.ఇలాంటి అనుకూల పరిస్థితిలో ప్రజలు మళ్ళీ జగన్ నే ముఖ్యమంత్రిని చేయాలని కోరుకుంటున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో మార్తి లక్ష్మి, కొత్త విజయలక్ష్మి, పిల్లి నిర్మల స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రే కొండబాబు,కొంచాడ ఈశ్వర్,జాలా నటరాజ్,దుంప చంద్రారెడ్డి,గుడ్ల గోపాల రెడ్డి, వెంకట్రావు, లాలాచెరువు పెద్ద, ఇంకా 3 వ డివిజన్ మహిళలు పాల్గొన్నారు.

## హెూలీ హెల్పింగ్ హేండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



%ఏలూరు,ప్రజాపాలన ప్రతినిధి :హెూలీ హెల్పింగ్ హేండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు వర్ధనపు వసంతరావు పరిపూర్ణా పేదవారికి, వికలాంగులు, అంధులకు, దుప్పట్లు, పులిహోర పొట్లాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వర్దనపు వసంతరావు మాట్లాడుతూ ప్రతీ యేటా రెండుసార్లు ఆర్గనైజేషన్ తరుపున వస్త్ర దానం, అన్నదానం కార్యక్రమాలు చేస్తున్నామని పండుగ అంటే ప్రతి ఒక్కరికి పండుగే అని పేదవారు కూడా పండగ పూట సంతోషంగా ఉండాలన్నదే నా ఆకాంక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుసన్న వెస్లీ, తెన్నేటి రాజు, అరిగెలరాజు, మెరిపొ సుమలత, విమలాదేవి,జాన్సీ, లావన్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటల నష్టపోయిన రైతులు అందరికీ ప్రభుత్వం నష్టపరిహారం వెంటనే ఇవ్వాలి



రొంపిచర్ల ప్రజాపాలన ప్రతినిధి (డిసెంబర్21): పల్నాడు జిల్లా,రొంపిచర్ల మండలం:మాచవరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము రైతులతో కలిసి ఆ గ్రామంలో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించడం జరిగింది ఆ గ్రామంలో బొబ్బర తామర వైరస్తో మిరప తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయని అనేక వెరైటీలు ఖరీదు ఎక్కువైనా తెచ్చి మిర్చి నారును నాటావని ఈ వైరస్ వల్ల పూత పిందె రాకపోవడంతో ఖరీదైన మందులు వాడామని అయినా లాభం లేక పోవడంతో కొంతమంది రైతులు మిరప తోటలు పీకేసారని ఉన్న తోటల్లో కూడా ఈ వైరస్ ఎక్కువగా ఉందని ఎన్ని మందులు వాడినా లాభం లేదా అని రైతులు రైతు సంఘం నాయకులు వద్ద తమ ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా చేతికొచ్చిన వరి పంట మాండోస్ తుఫాను వల్ల పైరు వాలిపోయిందని సగం గింజలు బురదలో నానిపోయాయని ఎకరాకు 35 బస్తాలు దిగుబడి వస్తుందని ఆశించిన రైతులు ఆశలు అడియాసయ్యాయని చేతికి 20 బస్తాలు రావటమే కష్టమైందని రైతులు ఆక్రోసాన్ని వెళ్ళబుచ్చారు గత ఏడాది చేసిన అప్పులు ఇప్పటికీ తీర్చలేకపోయామని మళ్లీ ఈ విపత్తు వల్ల మూలగే నక్కపై తాటికాయ పడ్డట్టు అయిందని రైతులు తమ గోడును వెళ్ళవచ్చుకున్నారు ఇవన్నీ విన్నా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూ రైతుల్ని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని ఈ ఏడాది అన్ని బ్యాంకులు రైతు ల వ్యవసాయ రుణాలన్నీ రద్దు చేయాలని అదేవిధంగా దేవాదాయ ధర్మాదాయ కవులను మాఫీ చేయాలని ఆర్బికే కేంద్రాల ద్వారా రైతులకు వారికి కావాల్సిన విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని అలాగే ఎరువులు పురుగుమందులను సబ్సిడీపై రైతులకు ఇవ్వాలని వ్యవసాయానికి ఉపయోగించే పెట్రోల్ డీజిల్ పై 50 శాతం రైతులకు రాయితీ ఇవ్వాలని కౌలు రైతులు వద్ద ఉన్న ధాన్యాన్ని ఎటువంటి షరతులు లేకుండా ప్రభుత్వమే మద్దతు ఇచ్చి కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని రాము డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి యు కిరణ్ శ్రీనివాస్ రెడ్డి అచ్యుత్ రెడ్డి గోపు రెడ్డి పున్నారెడ్డి రాజు శ్రీనివాసరావు కృష్ణారెడ్డి కిష్టయ్య నరసింహారావు పున్నారావు తదితర రైతులు పాల్గొన్నారు.

# జగనన్న జన్మదిన వారోత్సవాలు



శ్రీకాళహస్తి ప్రజాపాలన ప్రతినిధి:జగనన్న జన్మదినం సందర్భంగా ప్రకృతి పారవశ్యం చెందే రీతిలో 1008 మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జగనన్న జన్మదిన వారోత్సవాల్లో భాగంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షణకు వెళ్లే దారిలో పర్యావరణం – పచ్చదనం కోసం1008 మొక్కలను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పాల్గొని మొదటి చెట్టును నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జగనన్న జన్మదిన సందర్భంగా ఇంత మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు.ముందుగా జగనన్న నవరత్నాల నిలయం వద్ద కేక్ కటింగ్ నిర్వహించి జగనన్నకు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, జగనన్న జన్మదిన వారోత్సవాల్లో భాగంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లు తిరిగే గిరిప్రదక్షిణ రోడ్డులో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలకూడదని ఉద్దేశంతో రోడ్డుకి ఇరువైపులా మొక్కలను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. మనం ఎన్ని చెట్లు పెంచితే మన భవిష్యత్తు అంతా ఆరోగ్యంగా ఉంటుందని కావున ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటవలసిందిగా కోరుచున్నాను అన్నారు. జన్మదిన జరుపుకుంటున్న నా దైవ సమానులైన మా అన్న జగనన్నకు శుభాకాంక్షలు తెలియజేస్తూ జగనన్న నిండు నూరేళ్లు సంతోషంగా ఉంటూ జనరంజక పాలన అందించాలని దేవున్ని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఓడూరు గిరిధర్ రెడ్డి, పగడాల రాజు,వయ్యాల కృష్ణారెడ్డి, నంద,సెన్నిరు కుప్పం శేఖర్, రామచంద్ర రెడ్డి,మున్నా,జయ శ్యామ్,తిరుకాల మల్లికార్జున్ గౌడ్, మోహన్ నాయుడు,శ్రీవారి సురేష్,కంచి గురవయ్య, లక్ష్మీపతి,మధు రెడ్డి,లీల,కొల్లూరు హరినాయుడు,చింతా రాజేంద్ర,చంద్రయ్య నాయుడు, జగదీశ్వరయ్య, గౌరా,కిరణ్,వేణు,ప్రభాకర్,చింతామణిపాండు,ఫజల్,సుబ్బరాయుడు,గణేష్,తీగల చిన్న,మురళి యాదవ్,రవి,హరి రాయల్,పసల కృష్ణయ్య,సుధాకర్ రెడ్డి,ముని రామయ్య,సుమతి, సాగిరాభి,సునీత సింగ్,దీపిక,లతా, రామ ప్రభ,సునీత,లక్ష్మి,జయశ్రీ,బాబు,భావాజి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ కార్యాలయంలో ఘనంగా జగన్ పుట్టిన రోజు వేడుకలు



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి : బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు, రాష్ట్ర ప్రజల ఆరాధ్యదైవం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంటూ పలువురు వైసీపీ నేతలు జగన్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇటువంటి వేడుకలు మరో రెండు రెట్లు జరుపుకొనేలా ఆ భగవంతుడు కరుణ చూపాలని ప్రార్థించారు. బుధవారం వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలోగల ఎంపీ కార్యాలయంలో సీఎం జగన్మోహన్ రెడ్డి 50వ పుట్టిన రోజు వేడుకలు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. జై జగనన్న, జగనన్న నాయకత్వం వర్ధిల్లాలంటూ నాయకులు, కార్యకర్తలు పెద్దపెట్టున నినాదాలు, మరోవైపు బాణాసంచా పేలుళ్ళతో మిన్నంటాయి. ఎంపీ మార్గాని ఆదేశాల మేరకు నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి నేతృత్వంలో సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు తిరునాళ్ళను తలపించేలా ఎంతో కోలాహలంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ జేఏసీ ఛైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, రుడా ఛైర్పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, విశిష్ట అతిథులుగా నగర మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, మజ్జి అప్పారావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మార్గాని నాగేశ్వరరావు మాట్లాడుతూ వివిధ సంక్షేమ పథకాలు, రాష్ట్రాభివృద్ధితో దేశంలోని అన్ని రాష్ట్రాలు మన ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా చేయగలిగిన ఏకైక నేత, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ జగన్ అన్నారు. రుడా ఛైర్పర్సన్ షర్మిలారెడ్డి, నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, నగర మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సీఎం జగన్ చేస్తున్న కృషిని కొనియాడారు. కార్యక్రమంలో మజ్జి అప్పారావు, పాలిక శ్రీను, అరీఫ్, మానే దొరబాబు, బర్రే కొండబాబు, లక్కోజు ఓంకార్, కాటం రజనీకాంత్, అరవ సురేష్ కుమార్, దుంగ మంగ, మారిశెట్టి వెంకటేశ్వరరావు, హసినా బేగం, దాసి వెంకట్రావు, గుర్రం గౌతమ్, మార్గాని సురేష్, మార్గాని చంటి, రేగుళ్ళ శ్రీధర్, కొమ్మోజు దుర్గ, కొత్త విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న 50వ జన్మదినం సందర్భంగా రేణిగుంట టౌన్,ఆర్టీసీ బస్టాండ్ నందు కేక్ కట్ చేసిన రేణిగుంట మండల ఇంచర్జ్ శ్రీపవిత్ర రెడ్డి బియ్యపు



ప్రజాపాలన ప్రతినిధి శ్రీకాళహస్తి :శ్రీపవిత్ర రెడ్డి మాట్లాడుతూ మన నియోజకవర్గంలో జగనన్న జన్మదిన వారోత్సవాలు గత వారం రోజులు నుంచి అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి అని తెలియచేశారు.మెడికల్ క్యాంప్, జాబ్ మేళా,తోపుడు బండ్లు,అనాధ పిల్లలకు దుపట్లు ఇలా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాం.ఇలా జగన్ గారి జన్మదిన వేడుకలు చేయటం మొదటి సారి కాదు మా నాన్న బియ్యపు మధుసూధన్ రెడ్డి 20 సంవత్సరాల ముందే "జగన్ చారిటబుల్ ట్రస్ట్" ద్వార ఎనో సేవ కార్యక్రమాలు చేసారు.ఆంధ్రప్రదేశ్ ని అభివృధి పథంలో నడిపిస్తున్న మన జగనన్న ఇళ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అని తెలియచేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, జెడ్పీటీసీ సంధ్యారాణి,వైస్ ఎంపీపీ సుజాత,కో ఆప్షన్ మెంబర్ సుభన్ రాజ,సింగిల్ విండో చైర్మన్ గణేష్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు ప్రభాకర్,ఉప్ప సర్పంచ్ ఇర్ఫాన్,మైనార్టీ అధ్యక్షులు ఖదీర్,వార్డ్ మేమెబర్లు,మండల సర్పంచ్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రమేష్ , పినిపే బుజ్జి ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



అయినవిల్లి డిసెంబర్ 21. ప్రజాపాలన ప్రతినిధి. పి గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం మడిపల్లి గ్రామపంచాయతీ పరిధి మెయిన్ సెంటర్ వద్ద గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొక్క రమేష్, బుజ్జి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. ఆయన జన్మదిన సందర్భంగా ఫ్లెక్సీని ఏర్పాటు చేసారు.అయితే బుదవారం ఈ కటౌట్ వద్ద. ఆయన పుట్టినరోజు వేడుకొను పురస్కరించుకొని, పుట్టినరోజు కేకును ఆ గ్రామ పాఠశాల విద్యార్థిని విద్యార్థులుచే కేకు కట్ చేయించి. పిల్లలకు తినిపించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ ఎంపీటీసీ పంపాని వాణి పెద్ద, బూత్ కమిటీ కన్వీనర్ దంగేటి అప్పన్న, గుగ్గుళ్ల కనకరాజు, గ్రామ ఉప సర్పంచ్ పినిపే బుజ్జి, వెలవలపల్లి సర్పంచ్ బొంతు శ్రీనివాస్, సానబోయిన శ్రీను, అనిశెట్టి సత్యనారాయణ మరియు జగన్ మోహన్ రెడ్డి అభిమానులు తదితరులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 22, డిసెంబరు 2022

## న్యాయవ్యవస్థతో పాలకుల చెలగాటం!

ఇటీవలి కాలంలో సుప్రీంకోర్టుకూ ప్రభుత్వానికీ మధ్య ఘర్షణాయుతమైన వాతావరణం పెరుగుతున్నట్లు కనపడుతోంది. ప్రధానంగా ప్రధాన న్యాయమూర్తిగా డివై చంద్రచూడ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రభుత్వం న్యాయవ్యవస్థపై తన విమర్శనాబాణాలు ఉద్దేశపూర్వకంగా ఎక్కుపెట్టడం యాదృచ్ఛికంగా జరుగుతున్నట్లనిపించడం లేదు. ఎప్పుడో 2015లో సుప్రీంకోర్టు న్యాయ నియామకాల కమిషన్ను రద్దు చేస్తే ఇప్పుడు కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?ర్తో సహా అధికారంలో ఉన్న పెద్దలు ఆ విషయం పదే పదే మాట్లాడుతుండడం, ఆర్ఎస్ఎస్ అధికార పత్రిక 'ఆర్గనైజర్'లో కూడా కొలీజియం వ్యవస్థను తీవ్రంగా విమర్శించడం వెనుక ఆంతర్యం ఏమిటో ఊహించాల్సిందే. ఈ కమిషన్ గురించి మాత్రమే కాదు, సుప్రీంకోర్టు సెలవుల గురించి, పెండింగ్ కేసుల గురించి విమర్శిస్తున్నారు. సుప్రీంకోర్టు కొందరికి బెయిల్ ఇవ్వకూడదని, ప్రజాప్రయోజన వ్యాజ్యాలను స్వీకరించకూడదని హితబోధలు చేస్తున్నారు. అంటే కేవలం న్యాయమూర్తుల నియామకం గురించి మాత్రమే కాదు, సుప్రీంకోర్టు పనితీరు పట్ల కూడా ప్రభుత్వం తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు స్పష్టమవుతోంది. ఎన్ని ప్రశ్నించాల్సిన విషయాలున్నప్పటికీ ఈ దేశంలో చెప్పుకోదగిన విధంగా స్వతంత్రంగా వ్యవహరిస్తున్న వ్యవస్థ ముమ్మాటికీ న్యాయవ్యవస్థే. న్యాయవ్యవస్థ స్వతంత్రంగా ఉండాలని, ప్రభుత్వ జోక్యం ఉండరాదని రాజ్యాంగ సభలో బీఆర్ అంబేద్కర్ కూడా స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నవారు న్యాయవ్యవస్థపై తరచూ దాడులు చేస్తున్నారు. ఏమిటి వారి లక్ష్యం? న్యాయవ్యవస్థను సైతం తమ గుప్పిట్లో ఉంచుకోవాలన్నదే పాలకుల ఉద్దేశమని భావించేవారు చాలా మంది ఉన్నారు. న్యాయమూర్తులను నియమించేందుకు ప్రస్తుత కొలీజియం పద్ధతి కొనసాగించాలా లేదా అన్నది చర్చనీయాంశమే కానీ న్యాయవ్యవస్థలో ఉన్న సకల లోపాలకు కొలీజియం పద్ధతి మాత్రం కారణం కాదు. దేశంలో 5 కోట్ల కేసులు పెండింగ్లో ఉండడానికి కారణం కొలీజియం వ్యవస్థ అని న్యాయశాఖ మంత్రి ఆరోపించారు. విచిత్రమేమంటే గత ఆగస్టు నాటికి సుప్రీంకోర్టులో పెండింగ్లో ఉన్న కేసుల సంఖ్య 71,411 కాగా వివిధ హైకోర్టుల్లో పెండింగ్లో ఉన్న కేసుల సంఖ్య 59,55,907 ఉంటుందని ఇదే న్యాయశాఖ మంత్రి పార్లమెంట్కు ఇచ్చిన సమాధానంలోనే చెప్పారు. జిల్లా, సబార్డినేట్ కోర్టుల్లోనే అన్నిటికన్నా ఎక్కువగా 4.24 కోట్ల కేసులు పెండింగ్లో ఉన్నాయని ఆయన తెలిపారు. వీటిలో ఉత్తరప్రదేశ్లోనే కోటికి పైగా కేసులు పెండింగ్లో ఉన్నాయి. కొలీజియం పద్ధతి ద్వారా న్యాయమూర్తుల నియామకం సుప్రీంకోర్టు, హైకోర్టుల్లోనే జరుగుతుంది కాని క్రింది కోర్టుల్లో కాదు కదా? క్రింది కోర్టుల్లో పేరుకుపోయిన కేసులకు సుప్రీం, హైకోర్టులు ఎలా బాధ్యత వహిస్తాయి? నిజానికి మౌలిక స్థాయిలో న్యాయవ్యవస్థ సరిగా పనిచేయకపోవడానికి, కేసులు పెండింగ్లో పడడానికి ప్రభుత్వాలే కారణం. భారతదేశంలో 70 శాతం ఖైదీల కేసులు విచారణ దశలోనే ఉన్నాయి. వారిలో అత్యధికులు అభాగ్యులు, అణగారిన వర్గాల వారే. ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపైనే కోర్టులకు నిధులు లభించడం, పేలవమైన మౌలిక సదుపాయాలు, తమకు అనుకూలంకాని న్యాయమూర్తుల పేర్లను ఆమోదించకపోవడం వల్లే కేసులు పేరుకుపోతున్నాయని గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమణ పలుసార్లు వాపోయారు. కేసులకు తగ్గట్లు న్యాయమూర్తులను, సిబ్బందిని నియమించడం, కంప్యూటర్ సౌకర్యాలు, శౌచాలయాలు మొదలైన మౌలిక సదుపాయాలతో కొత్త కోర్టులను నిర్మించడం జరగకపోవడానికి బాధ్యత ప్రభుత్వానిది కాదా? కేసులు సుదీర్ఘకాలం కొనసాగడానికి, ఇష్టారాజ్యంగా సాగడానికి సిబిఐ, ఈడీ, ఎన్ఐఎ, పోలీసు వంటి దర్యాప్తు ఏజెన్సీల బాధ్యత ఏమీ లేదా? ఎవరి కనుసన్నలలో, ఎవరికి అనుకూలంగా ఈ ఏజెన్సీలు పనిచేస్తున్నాయి? మీకు సుప్రీంకోర్టుపై కోపం ఉన్నది కదా అని వ్యవస్థీకృత లోపాలకు బాధ్యతను ఉన్నత న్యాయస్థానంపై నెట్టివేయడం సరైనదా? న్యాయనియామక కమిషన్ను పార్లమెంట్ ఉభయ సభలతో పాటు రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించినా సుప్రీంకోర్టు కొట్టి పారేసిందని తరుచూ విమర్శించడంలో అర్థం లేదు. నిజానికి వీపీ సింగ్ హయాంలోనే జాతీయ న్యాయ కమిషన్ను ఏర్పాటు చేసేందుకు సవరణ ప్రవేశపెట్టారు కాని 1991లో లోక్సభ రద్దు కావడంతో ఈ సవరణ ఆమోదం పొందలేకపోయింది. పీవీ హయాంలో మళ్లీ ఈ విషయంపై మల్లగుల్లాలు జరిగాయి. అయితే ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించకుండా న్యాయమూర్తుల నియామకం, బదిలీ విషయంలో నిర్ణయం తీసుకోవడం సరైంది కాదని 1993లో నాటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జెఎస్ వర్మ నేతృత్వంలోని 9మంది సభ్యుల రాజ్యాంగ బెంచ్ ఇచ్చిన తీర్పు తర్వాతే సిజె ఇద్దరు సీనియర్ న్యాయమూర్తులతో సంప్రదించి నిర్ణయాలు తీసుకునే కొలీజియం వ్యవస్థ అమలులోకి వచ్చింది. 1998లో వాజపేయి ప్రభుత్వం ఈ తీర్పును వ్యతిరేకించడంతో రాజ్యాంగబెంచ్ ఈ పద్ధతిలో కొద్ది మార్పులు చేసింది. ఆ తర్వాతి నుంచీ నలుగురు న్యాయమూర్తులు నిర్ణయాలు తీసుకుంటున్నారు. 2014లో సుప్రీంకోర్టు ఈ కమిషన్ను కొట్టి వేసిన తర్వాత ప్రభుత్వమే మౌనం పాటించింది, కనీసం సుప్రీంకోర్టుకు రివ్యూ పిటిషన్ కూడా దాఖలు చేయలేదు. సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలకు అనుగుణంగా మరోసారి చట్టం చేసి కమిషన్ను నియమించేందుకు కూడా ప్రయత్నించలేదు. క్రింది కోర్టుల్లో పలువురు నిష్ణాతులైన న్యాయమూర్తులు మగ్గిపోగా అనర్హులు పలువురు పై మెట్టెక్కేందుకు కొలీజియం వ్యవస్థ అవకాశం కల్పించిందని కిరణ్ రిజిజూనే కాదు, ఆయనకు ముందు న్యాయశాఖ మంత్రిగా ఉన్న రవిశంకర్ ప్రసాద్ కూడా విమర్శించారు. అవినీతిపరులైనవారు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు కాగలిగారని జస్టిస్ మార్కండేయ కట్జూ నాడు వ్యాఖ్యానించారు, అంతమాత్రాన మోదీ తలపెట్టిన న్యాయనియామకాల కమిషన్ పరిపూర్ణమైనదని చెప్పడానికి వీల్లేదు. న్యాయనియామక కమిషన్లో లోపాలనే సుప్రీం కోర్టు ఎత్తి చూపిందని, ఆరుగురు సభ్యులను నియమించి ప్రభుత్వం మాటే చెల్లుబాటు అయ్యేలా అనేక నిబంధనలను చేర్చిందని, న్యాయవ్యవస్థ స్వతంత్రతను తగ్గించేలా ఉన్నందుకే ఈ కమిషన్ను రద్దు చేశారని ఉపేంద్ర బక్షి లాంటి న్యాయనిపుణులు కూడా చెప్పారు. ప్రముఖ వ్యక్తులు అన్న పేరుతో న్యాయ వ్యవస్థతో సంబంధం లేని ఇద్దరు వ్యక్తులను నియమించి వారికి వీటో చేసే అధికారం ఇవ్వడం సరైంది కాదని అనేకమంది న్యాయనిపుణులు అన్నారు. కొలీజియంలో ఉన్న మంచి లక్షణాలు ఈ కమిషన్కు లేవని, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల పాత్రే లేదని అడ్వకేట్ ఆన్ రికార్డ్ అసోసియేషన్ తరఫున వాదించిన సీనియర్ న్యాయవాది ఫాలి నారిమన్ స్పష్టం చేశారు. నిజానికి వాజపేయి హయాంలో మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వెంకటాచలయ్య నేతృత్వంలో నియమించిన రాజ్యాంగ సమీక్షా కమిషన్ కూడా న్యాయమూర్తుల నియామకానికి జాతీయ కమిషన్ అవసరమని సూచించింది. అయితే ఈ కమిషన్లో అయిదుగురు సభ్యులుండాలని వారిలో మెజారిటీ సభ్యులుగా ముగ్గురు సుప్రీం సీనియర్ న్యాయమూర్తులను నియమించాలని జస్టిస్ వెంకటాచలయ్య సూచించారు.

# చట్టుబండలైన చదువుల నాణ్యత

రాష్ట్రంలో విద్యారంగ పరిస్థితి దయనీయంగా తయారయ్యింది. ప్రభుత్వ పని తీరుకు తగ్గట్లుగానే చదువుల నాణ్యతా నేల బారుగా మారింది. విద్యారంగానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామని ఆర్భాటపు ప్రకటనలు ఇస్తున్నా క్షేత్రస్థాయిలో విద్యార్థులను సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కనీస సౌకర్యాలు లేక కునారిల్లుతున్నాయి. కొన్ని గ్రామాల్లో శిథిలమైన పాఠశాలల్లో విద్యను బోధిస్తున్నారు. నాడు-నేడు కింద దళితవాడల్లో నూతన పాఠశాలల భవన నిర్మాణాలు కేవలం కాగితాలకే పరిమితం కావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్థిక స్తోమత లేని తల్లితండ్రులు తమ పిల్లల విషయంలో పూర్తిగా ప్రభుత్వ పాఠశాలల పైనే ఆధారపడి ఉన్నారు. తాగు నీటి సౌకర్యం లేకపోవడం, మరుగుదొడ్ల సమస్య, క్రీడా ప్రాంగణాలకు స్థలం కొరత, ప్రహరీలు లేక భద్రతా సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఏది ఏమైనా విద్యా వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం భ్రష్టుపట్టిస్తోంది. ఈ ఏడాది దాదాపు 3.5 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు పాఠశాలలకు తరలిపోయారు. నూతన జాతీయ విద్యావిధానం పేరుతో పాఠశాలలను మూసివేసి విద్యార్థులను రోడ్డున పడేసిన జగన్ ప్రభుత్వం పాఠశాల విద్యను సర్వనాశనం చేసింది. ప్రతీ ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులను నియమిస్తామని 2018లో శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస పాదయాత్రలో జగన్రెడ్డి హామీ ఇచ్చారు. నేడు అందుకు విరుద్ధంగా ఏకోపాధ్యాయ పాఠశాలలను అమలుచేస్తున్నారు. 2018-19లో ఏపీ నాణ్యమైన విద్యలో 3వ స్థానంలో ఉంటే, నేడు 19వ స్థానానికి దిగజార్చారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించటం చేతగాక నేడు కమీషన్ల కోసం బైజూస్ విద్యావిధానం అమలు చేసేందుకు సిద్ధపడ్డారు. జగన్ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లవుతున్నప్పటికీ ఇంతవరకు ఒక్క డీఎస్సీకి కూడా నోటిఫికేషన్ ఇవ్వలేదు. దీని కోసం లక్షలాది మంది వేచిచూస్తున్నారు. పాఠశాలల విలీనం వల్ల 24 వేల ఉపాధ్యాయ పోస్టులు తగ్గిపోయే ప్రమాదముంది. జాతీయ విద్యావిధానమంటూ విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా పాఠశాలల విలీనం, చేపట్టడం సమర్థనీయం కాదు. ఏయేటికాయేడు విద్యా వ్యవస్థ ప్రథమ స్థాయిలో ఉండాల్సింది పోయి ప్రభుత్వం చేతగానితనంతో అథమ స్థాయికి చేరుకుంటోంది. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 3,46,777 డిగ్రీ సీట్లకు గాను 2,05,299 సీట్లు అంటే 40.59 శాతం సీట్లే భర్తీ అయ్యాయి. ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యతలో 67 శాతంతో దేశంలో 36 రాష్ట్రాల్లో (కేంద్రపాలిత ప్రాంతాలు కలుపుకొని) 31వ స్థానంలో ఉండటం సిగ్గుచేటు. ప్రభుత్వ కార్యక్రమాలకు విద్యా సంస్థల బస్సులు దౌర్జన్యంగా లాక్కొంటూ, విద్యాలయాలకు సెలవులిస్తూ విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం నాణ్యమైన విద్యలో టీడీపీ హయాంలో 3వ స్థానంలో ఉంటే దానిని నేడు 19వ స్థానానికి దిగజార్చారు. రాష్ట్రవ్యాప్తంగా 1160 ప్రభుత్వ పాఠశాలల స్థలాల్లో రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేయడం సమంజసం కాదని గతంలో హైకోర్టు చెప్పినా పట్టించుకోలేదు. ఆంగ్లం మోజులో మాతృభాషకు తూట్లు పొడుస్తున్నారు, స్టేట్ సిలబస్ కాకుండా సీబీఎస్సీ అమలు చేస్తూ రాష్ట్ర విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారు. విశ్వవిద్యాలయాల వీసీ పదవులను ఒకే వర్గానికి చెందిన వారికి కేటాయించి విద్యాలయాలను అధికారపక్షం కార్యాలయాలుగా మార్చారు. కరోనా సమయంలో దేశమంతా పరీక్షలు రద్దు చేస్తే ప్రభుత్వం మాత్రం మొండిగా నిర్వహించబోయి విద్యార్థుల ప్రాణాలతో చలగాటమాడబోతే సుప్రీంకోర్టు వాతలు పెడితే గాని వెనక్కి తగ్గలేదు. జూన్ 10, 2022న డిల్లీలో జరిగిన సమావేశం మినిట్స్ చూస్తే ప్రభుత్వ బండారం బయటపడుతుంది. ప్రతి ఏడాది సర్వశిక్ష అభియాన్ నుంచి రాష్ట్రానికి నిధులు విడుదల చేసే సమయంలో ఆయా రాష్ట్రాలలో విద్యా వ్యవస్థ ఎలా ఉందో రాష్ట్రానికి తెలియజేస్తారు. నేడు రాష్ట్రంలోని పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ 2లక్షల 80వేలకు తగ్గిపోయిందని మినిట్స్లో ఇచ్చారు. కేంద్రం చెబుతున్న దాని ప్రకారం 10వ తరగతిలో 31.3 శాతం డ్రాప్ అవుట్ రేటు ఉంది.. 2021 సెకండరీ లెవల్లో యాన్యువల్ డ్రాప్ అవుట్లు 16.7 శాతంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే డ్రాప్ అవుట్ రేట్లు తగ్గించాలని కేంద్రం చెబుతోంది. అదే విధంగా ఒక తరగతి నుంచి మరొక తరగతికి వెళ్లే ట్రాన్సిషన్ రేటు చాలా తక్కువగా ఉంది. విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి చాలా తేడాగా ఉంది. రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలల్లో 39,008 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రాథమికోన్నత పాఠశాలల్లో 11,888 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మొత్తం దాదాపు 50,896 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో ఎటువంటి ఉపాధ్యాయ నియామకాలు జరపకపోవడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని కేంద్రం చెప్పింది. దీనికేం సమాధానం చెబుతారు? ఉపాధ్యాయ నియామకాలు జరపకపోవడం వలన ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య పెరిగిపోయింది. మానవ వనరులపైన పెట్టే ఖర్చు పెరుగుదలను మానుకోవాలని, అంతేకాకుండా భవిష్యత్ నియామకాలను తగ్గించుకోవాలని ప్రపంచ బ్యాంక్ విధించిన షరతుకు నిస్సిగ్గుగా అంగీకరించారు. అంటే ఉపాధ్యాయ నియామకాలు జరపకుండా ప్రపంచ బ్యాంకు నుంచి రూ. 2వేల కోట్లు ఋణం తీసుకోవడానికి బ్యాంక్ పెట్టిన షరతుకు అంగీకరించారు. ఈ గెజిట్ను జారీ చేసిన అధికారే ఇందులో ఎటువంటి షరతులు లేవని బుకాయించడం హేయం. ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహిస్తానన్న హామీని తుంగలో తొక్కి లక్షలాది నిరుద్యోగులకు జగన్ ప్రభుత్వం ద్రోహం చేసింది. విలీనం పేరుతో స్కూల్స్ తగ్గించేసి, ఉపాధ్యాయ నియామకాలు చేపట్టకుండా ఉన్న టీచర్లతోనే సరిపెడుతూ అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తున్నది. కేంద్రం పాఠశాలల మెయింటెనెన్స్ కోసం గత ఏడాది రూ. 122 కోట్ల నిధులు ఇస్తే వాటిని దారి మళ్లించింది. విద్యార్థులకు స్కాలర్షిప్ ఎగ్గొట్టి అమ్మ ఒడి పేరుతో 84 లక్షల మంది విద్యార్థులుంటే కేవలం 44 లక్షల మంది విద్యార్థులకు వర్తింపజేస్తూ నమ్మకద్రోహం చేశారు. అమ్మ ఒడికి రూ. 15వేలు నుంచి రూ. 13వేలకు కుదించారు. అమ్మ ఒడికి ఖర్చు చేసింది రూ. 19,617 కోట్లు మాత్రమే, కాని నాన్న బుడ్డి ద్వారా రూ. 66,423 కోట్లు దోచారు. విదేశీ విద్యను నిర్వీర్యం చేశారు. టీడీపీ ప్రభుత్వంలో 4,528 మంది విద్యార్థులకు విదేశీ విద్యకు రూ. 378కోట్ల ఆర్థిక సాయం అందిస్తే, వైసీపీ ప్రభుత్వం ఒక్క విద్యార్థికి సాయం అందించలేదు. పైపెచ్చు గతంలో వెళ్లిన విద్యార్థులకు నిధులు విడుదల చేయకుండా ముప్పు తిప్పలు పెట్టారు. ఎయిడెడ్ విద్యాసంస్థల పరిధిలోని ఆస్తులు, భూములను స్వాధీనం చేసుకొని, 90శాతం మంది బడుగు, బలహీనవర్గాల విద్యార్థులను రోడ్డున పడేయడానికి సిద్ధమయ్యారు. నాడు-నేడు పథకం రంగులు మార్చి దోచుకుంటున్నారు. కేంద్ర విద్యాశాఖ ఇటీవల విడుదల చేసిన నేషనల్ అఛీవ్మెంట్ సర్వే 2021 రిపోర్టు ప్రకారం ప్రభుత్వం నాడు-నేడు పేరుతో చేస్తున్న వెూనకారి విధానం బట్టబయలయ్యింది. కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతంతో ఖర్చుతో ఇచ్చే ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, నోట్బుక్కోను అవినీతికి పాల్పడ్డారు. 2021-22 ఏడాదిలో స్కూల్ బ్యాగ్ పంపిణీలోను రూ. 18 కోట్ల అవినీతికి పాల్పడ్డారు. ఫీజ్ రీయింబర్స్మెంట్ను విద్యా దీవెన పేరుతో పక్కదారి పట్టించారు. టీడీపీ ప్రభుత్వం 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్మెంట్ ఇవ్వగా, వైసీపీ ప్రభుత్వం దానిని 10 లక్షల మంది విద్యార్థులకు కుదించింది. పీజీ విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్మెంట్ను రద్దు చేసి, వెనకబడిన వర్గాలకు ఉన్నత విద్యను దూరం చేశారు. వసతి గృహాల్లోను విద్యార్థులకు కడుపునిండా అన్నం కూడా పెట్టలేని దీనస్థితిలో ప్రభుత్వం ఉంది. బిల్లులు చెల్లించకపోవడం వలన వేలాది మంది విద్యార్థులు పస్తులుంటున్నా ప్రభుత్వానికి మనస్సు కరగటం లేదు.



# హక్కులు కాజేస్తున్నారు, విద్వేషాలు రాజేస్తున్నారు!

వైసీపీ ఎంపీలు పార్లమెంటులో అడిగిన ప్రశ్నలకు సమాధానంగా కేంద్ర మంత్రులు 'రాష్ట్రానికి ప్రత్యేక హోదా లేదు - పోలవరానికి నిధులు ఇవ్వం' అని కచ్చితంగా చెప్పారు. అయినా ప్రశ్నలు వేసిన ఎంపీలు కనీసంగా కూడా తమ నిరసన తెలపలేకపోవటం చూస్తుంటే, ఇద్దరూ కలిపి రాష్ట్రాన్ని ముంచేయడానికి ఆడుతున్న నాటకంలా అనిపిస్తోంది. రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 90 ప్రకారం పోలవరం నిర్మాణ బాధ్యత మొత్తం కేంద్ర ప్రభుత్వానిదే. దీనిని జాతీయ ప్రాజెక్టుగా చట్టంలో పేర్కొని, ఇతర రాష్ట్రాల అభ్యంతరాలు, పర్యావరణ అనుమతులతో సహా అన్ని చర్యలూ కేంద్రమే చేపట్టాలని, నిర్వాసితుల పునరావాసం, నష్టపరిహారం వంటివన్నీ కేంద్రమే చూసుకుంటుందని చట్టంలో స్పష్టంగా పేర్కొన్నారు. అయితే, గత ఎనిమిదేళ్లుగా మోదీ ప్రభుత్వం ఈ చట్టానికి తూట్లు పొడుస్తూనే ఉంది. తమను గెలిపిస్తే వీటన్నింటినీ సరిచేస్తామని నమ్మబలికి, తీరా గెలిచిన తరువాత జగన్ సర్కారు ఆ పని చేయలేదు సరికదా, మరిన్ని హక్కులను తాకట్టు పెడుతోంది. పోలవరం మొత్తం నిర్మాణానికి రూ. 55,548 కోట్లు ఖర్చవుతుందని రాష్ట్ర ప్రభుత్వం తన అంచనాలను కేంద్రానికి పంపింది. అయితే, కేంద్ర ప్రభుత్వం అన్ని నిధులు ఇచ్చేది లేదని, ఇప్పటికి రూ. 13,226.04 కోట్లు ఇచ్చామని, ఇక చెల్లించవలసినది కేవలం రూ. 2,441.86 కోట్లు మాత్రమేనని తెలిపింది. పునరావాసం, నష్టపరిహారం తన బాధ్యత కాదని, అడ్డగోలు వాదన చేస్తోంది. దీనిని ఖండించి, రాష్ట్ర హక్కులను కాపాడటంలో ప్రజలెన్నుకున్న ప్రభుత్వంగా అగ్రభాగాన నిలబడవలసిన జగన్ ప్రభుత్వం ఆ పని చేయటం లేదు. ఇక వెనుకబడ్డ ఉత్తరాంధ్ర, రాయలసీమలకు చట్ట ప్రకారం వచ్చిన నిధులూ లేవు, సాధించిన అభివృద్ధీ లేదు. చట్టంలో పేర్కొన్న అనేక విద్యా సంస్థల నిర్మాణం ముందుకు సాగడం లేదు. అనంతపురంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయం, అనకాపల్లి జిల్లాలోని పెట్రోలియం యూనివర్సిటీల నిర్మాణాలు కాదు కదా, ప్రహరీ గోడలు కూడా నేటికీ కట్టలేదు. ఇక విజయనగరం జిల్లాలోని గిరిజన యూనివర్సిటీకి స్థల సేకరణ కూడా జరగలేదు. ఈ విద్యా సంస్థలన్నీ నేటికీ తాత్కాలిక భవనాల నుంచే నడుస్తున్నాయి. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ప్రకటనలకే పరిమితమైంది తప్ప, నేటికీ ఆచరణ రూపం దాల్చలేదు. ఇది ఎప్పుడు ఏర్పాటు చేస్తామో కూడా చెప్పలేమని తాజాగా కేంద్ర రైల్వే మంత్రి పార్లమెంటు సాక్షిగానే సెలవిచ్చారు. కానీ, ఈ పేరు చెప్పి ఉన్న రైల్వే డివిజన్ను ఎత్తేయాలని మాత్రం నిర్ణయించింది. విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజక్టుల సంగతే మరిచారు. చట్టంలోనే పేర్కొన్న కడప ఉక్కు ఫ్యాక్టరీ, దుగ్గరాజుపట్నం పోర్టులను తాము నిర్మించలేమని మోదీ ప్రభుత్వం చేతులెత్తేసింది. ఎందుకు చేయరని, గట్టిగా నిలదీయవలసిన జగన్ ప్రభుత్వం, విచిత్రంగా తామే వాటిని నిర్మిస్తామని, జిందాల్ సంస్థతో కలిపి కడప ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించడానికి ముందుకుసాగుతోంది. ఈ పేరుతో భూములను, విలువైన ఖనిజాన్ని ప్రయివేటు సంస్థకు దారాదత్తం చేయడానికే ఈ తతంగమంతా. ఇక్కడ సహజంగానే ఒక సందేహం కలుగుతుంది. అదేమిటంటే ఒక ప్రయివేటు సంస్థకు సాధ్యమైనది, కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు సాధ్యం కాదని. విశాఖ మెట్రో రైల్ విషయంలోనూ జగన్ ప్రభుత్వం ఇలాగే చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్మించకపోతే తామే నిర్మిస్తామని ప్రకటించింది. ఇక్కడ కూడా ఆ పేరున విలువైన భూములను స్వాహా చేయడమే అసలు వ్యూహం. ఇక్కడ మరొక ఆసక్తికరమైన విషయమేమిటంటే, చట్టంలోని అంశాలన్నీ 2024లోగా పూర్తి చేయాలని అదే చట్టంలో పేర్కొన్నారు. అయితే, వీటిని ఆ సమయంలోగానే సమాధి చేసేస్తారా అనేటట్లే ఇరువురి వైఖరీ ఉంది. వీటన్నింటికి పరాకాష్టగా తాజాగా మరొకటి వెలుగులోనికి వచ్చింది. రాష్ట్ర ప్రయోజనాలకు భంగకరంగా విశాఖపట్నం స్టీల్ ప్లాంటును అమ్మేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి వ్యతిరేకంగా కార్మికులు, రాష్ట్రంలోని వివిధ తరగతుల ప్రజానీకం పెద్దఎత్తున గత రెండేళ్లుగా పోరాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బయటకు ఏం చెబుతున్నా, లోపాయకారిగా కేంద్ర ప్రభుత్వానికి 'సై' అంటోందనే అనుమానాలు ముందు నుంచీ ఉన్నాయి. ఇప్పుడు అవి అనుమానాలు కాదు, వాస్తవాలే అనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో ఒప్పందానికి వచ్చినట్లు తెలుస్తోంది. స్టీల్ ప్లాంట్ వద్ద ఉన్న భూములలో నాలుగు వేల ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయించాలని కేంద్రాన్ని కోరినట్లు వార్తలు వచ్చాయి. ప్రైవేటీకరణకు తన సహకారానికి ప్రతిఫలంగా ఈ భూబదలాయింపు అనే ఆరోపణలకు బలం చేకూర్చేలా, ఉక్కు శాఖ ఇటీవల నిర్వహిస్తున్న డ్యాష్ బోర్డు సమావేశాలకు సంబంధం లేకపోయినా, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి హాజరవుతున్నారు. ఈ విషయాలన్నీ పత్రికలలో బహిరంగంగా వచ్చినా, రాష్ట్ర ప్రభుత్వం వాస్తవాలను ప్రజల ముందుంచడానికి సాహసించడం లేదు. కొన్ని కార్పొరేటు కంపెనీలతో మోదీ సర్కార్ ప్రి బిడ్డింగ్ సంప్రదింపులు చేస్తున్నట్లు, రోడ్ షోలు, ఆస్తుల విలువ మదింపు వంటివి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గుట్టుగా జరిగిపోతున్నాయని తెలుస్తోంది.

## ఆరికిరేవులలో ఘనంగా జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం ఆరికిరేవుల గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి పుట్టినరోజు వేడుకలు సర్పంచ్ మట్టా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు నివాళులు అర్పించారు ఆయనకు నివాళులు అర్పించారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి పేద వృద్ధులకు వికలాంగులకు పళ్ళు మరియు దుప్పట్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొవ్వూరు మండల ఎంపీపీ కాకర్ల నారాయణ విచ్చేశారు ఆయన మాట్లాడుతూ జగన్మోహన రెడ్డి మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన నవరత్నాలు అద్భుతంగా ఉన్నాయని అన్నారు అదేవిధంగా అభివృద్ధి పథంలో వెళ్తుందని అన్నారు,జడ్పిటిసి బొంతా వెంకటలక్ష్మి మాట్లాడుతూ మన గౌరవనీయులైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నాయని అభినందించారు ధర్మవరం గ్రామానికి చెందిన ఎంపీటీసీ జొన్నకూటి కోమలి మాట్లాడుతూ పేద ప్రజలకు ఏ అవసరాలు కావాలోని గుర్తించిన మహానుభావుడు జగన్మోహన్ రెడ్డి గారు పేద ప్రజలందరికీ ఆయన ఎన్నో కానుకలు ఇచ్చారు కావున ఆయన్ను 2024లో ముఖ్యమంత్రిని చేసి ఆయన కానుక ఇద్దాము అని అన్నారు ఈ కార్యక్రమంలో గారపాటి కృష్ణ ఇమ్మణి శంకరం ముళ్ళపూడి కాశి కొవ్వూరు వైసీపీ మండల అధ్యక్షులు సుంకర సత్యనారాయణ ఉపసర్పంచి మల్లిపూడి వెంకటరావు,పంచాయతీ కార్యదర్శి,నరేంద్ర బాబు,మల్లిపూడి శ్రీను,చావా దామోదరం,రాంబాల అన్నవరం,మల్లిపూడి ప్రసాద్,ఏలూరి త్రిమూర్తులు, కౌలూరి నరేష్,మట్టా వెంకటరావు,ఆనెం సుబ్బారావు, మట్టా రామకృష్ణ,వాలంటీర్లు,సచివాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## దారవరంలో వై.సి.పి నాయకుడిపై దౌర్జన్యం



తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం చాగల్లు మండలంలోని దారవరం గ్రామంలోవై.సి.పి సీనియర్ నాయకులు కట్టా వెంకటేశ్వరరావు మీద దౌర్జన్యంగా ఎప్పట్నుంచో ఉన్న స్తంభంము సర్పంచ్ వారి కుటుంబానికి అడ్డంగా ఇబ్బందికరంగా ఉందని అటువైపు ఉందని విద్యుత్ స్తంభం తీసి ఇటు వేసి వైసీపీ నాయకుడిని ఇబ్బంది గురి చేస్తున్నారు కొత్తగా టిడిపి నుండి వచ్చి దారవరంలో వైసిపి నాయకులకి అరాచక పాలన కనబడుతుంది స్తంభాలు అటు నుండి ఇటు మార్చుటానికి పంచాయతీ తీర్మానాలు, ఎలక్ట్రిసిటీ తీర్మానాలు తో పని లేదంటూ వాళ్ళు ఇష్టానుసారంగా స్తంభాలు మార్చుకుంటున్నారు,కొత్త నాయకుల వైఖరిని సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు తప్పుపడుతున్నారు.

## రామిశెట్టి కొండలరావు ఆధ్వర్యంలో సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



పల్నాడు జిల్లా. నరసరావుపేట .డిసెంబర్ 21 (ప్రజా పాలన ప్రతినిధి):ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వై యస్. ఆర్. సి పి నరసరావుపేట పట్టణ నాయకులు రామిశెట్టి కొండలరావు.నరసరావుపేట పట్టణము లో యల్. బి. మార్కెట్ సెంటర్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి యాబై వ పుట్టినరోజు పురస్కరించుకుని పెదలకి ఆనందాన కార్యక్రమము నిర్వహించాము అని పల్నాడు జిల్లా కాపు నాయకులు మారియూ వై. యస్. ఆర్. సి. పి పట్టణ నాయకులు రామిశెట్టి కొండల రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొండల రావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రోజువారీ కూలీలు గ్రామీణ ప్రాంతాలనుండి వచ్చిన వారికి "జగనన్న"పుట్టినరోజు సందర్భంగా సుమారు వెయ్యి మంది కి బిర్యానీ రైస్ చికెన్ కర్రీ తో కూడిన భోజనం అందజేశాము అని తెలిపారు, మా నరసరావుపేట శాసనసభ సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి చేతులు మీదుగా ఈ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన "హరి హర ఫుడ్ కోర్ట్" ముందుగా ప్రారంభించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సలీమ్, గణేష్, వికాస్, కిరణ్, భవన్,సాయి, మహేష్, కోటేశ్వరరావు, బంగారయ్య, బొబ్బిలి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వైద్య భవనాన్ని ప్రారంభించిన మంత్రి పినిపే విశ్వరూప్



అమలాపురం డిసెంబర్ ప్రజాపాలన ప్రతినిధి.:పుట్టుకతోనే అంగవైకల్యాలు ఉన్న చిన్నారులను గుర్తించి సాధారణ చిన్నారులు మాదిరిగా వైద్య సేవలు అందించడం ద్వారా తీర్చిదిద్దేందుకు జిల్లా సత్వర వైద్య సేవలు చికిత్స కేంద్రాన్ని స్థానిక ప్రాంతీయ ఆన్పత్రి నందు ప్రారంభించడం జరిగిందని రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఆయన స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నందు జాతీయ ఆరోగ్య మిషన్ నిధులైన రూ. కోటి ఆరు లక్షల వ్యయంతో నిర్మించిన జిల్లా సత్వర వైద్య సేవలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. తొలుత మంత్రివర్యులకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా వారికి వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ కేంద్రాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరిం చుకుని మంచి కార్యక్రమాన్ని స్థానిక ప్రాంతం నందు ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. రిలయన్స్ ఫౌండేషన్ వారి ఆర్థిక సహకారంతో సుమారుగా రూ. 25 లక్షలు వ్యయంతో నూతనంగా ప్లేట్లెట్స్ విభజన చేసే మిషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని దానిని కూడా నేడు ప్రారంభించుకోవడం అద్భుత మైన విషయం అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులు, లోపాలు మరియు అభివృద్ధిలో జాప్యాలు లేదా వైకల్యాలు లేదా న్యూరో-బిహేవియరల్ సమస్యలు లేదా వైకల్యాల కోసం, ప్రమాదంలో ఉన్న పిల్లలకు సంపూర్ణమైన పద్ధతిలో మద్దతు ఇవ్వడానికి జిల్లా సత్వర వైద్య సేవల కేంద్రం అవసరమన్నారు. తల్లి గర్భంలో ఉన్నప్పుడు నుండి 12 సంవత్సరాల వయసు వచ్చేవరకు అంగవైకల్యాలను గుర్తించి సాధారణ చిన్నారులు మాదిరిగా ప్రోత్సహించడం కోసం ఈ సత్వర వైద్య సేవల కేంద్రం అన్ని విధాలుగా తోడ్పాటునందిస్తుం దన్నారు. ఆధునికరించిన ఆరోగ్యశ్రీ ఉచిత సేవల క్యాబిన్ ను వారు ప్రారంభించారు. ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆర్ శంకర్రావు మరియు సుప్రియ వైద్యులు మాట్లాడుతూ రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం క్రింద ఉన్న డి ఇ ఐ సి చాలా అవసరమైన ముందస్తు సేవలను అందిస్తుం దని, అను కూలమైన యూజర్ ఫ్రెండ్లీగా ఖర్చుతో కూడుకున్న ప్రత్యేకతలతో బహుళ వైద్య సేవలను ఉచితంగా అందిస్తుందన్నారు.డి ఇ ఐ సి లు ప్రామాణిక మైన స్క్రీనింగ్, చికిత్స, రెఫరల్ మరియు అన్ని కేసుల ఫాలో-అప్‌ను అందిస్తాయని తద్వారా పిల్లల మనుగడ మరియు అభివృద్ధి రెండింటినీ మెరుగుప రుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు ఐ వెంకటేశ్వర రావు,రాష్ట్ర దృశ్యకళల అకాడమీ చైర్మన్ కె సత్య శైలజ, హితకారిణి సమాజం అధ్యక్షులు కే మణి కుమారి, పురపాలక సంఘ అధ్యక్షులు రెడ్డి సత్య నాగేంద్రమణి, మున్సిపల్ కమిషనర్ విఐపి నాయుడు, రెడ్ క్రాస్ కార్యదర్శి శర్మ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె. శంకరరావు మరియు స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జగ్గంపేట నుండి ర్యాలీ గా కాకినాడలో జరుగుతున్న దళితుల సమరభేరికి తరలి వెళ్లిన దళిత టిడిపి శ్రేణులు



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 21: డిసెంబర్ 21న కాకినాడలో తలపెట్టిన దళితుల సమరభేరీ ర్యాలీకి జగ్గంపేట నియోజకవర్గం లోని జగ్గంపేట గండేపల్లి కిర్లంపూడి గోకవరం మండలాల తెలుగుదేశం పార్టీ దళిత నేతలు బైక్ ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ ర్యాలీని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ వైయస్సార్సీపి పరిపాలనలో దళితులపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయని దళితులపై హత్యలు అత్యాచారాలు శిరోమండనాలు చేసినవారికి పెద్దపీట వేస్తుందని గత ఎన్నికల్లో హామీలైనటువంటి 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితం 40 సంవత్సరాలకే పింఛన్, దళిత యువకులకు ఉద్యోగాలు వంటి హామీలను తుంగలో తొక్కి దళిత సంక్షేమం అభివృద్ధిని నిర్వీర్యం చేస్తూ 27 స్కీములు ఈ ప్రభుత్వం రద్దు చేసిందనిసొంతకాళ్ళ మీద నిలబడే అన్నిపథకాలు రద్దు ఎస్సీ, ఎస్టీలకుఅంబేద్కర్ విదేశీవిద్య ,కులాంతర వివాహాలకునగదుసాయం స్వయంఉపాధి రుణాల పథకం ఎస్సీ సబ్ ప్లాన్ అమలు భూమి కొనుగోలు పథకం బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ వంటి పథకాలను నిర్వీర్యం చేసింది అన్నారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈది అశోక్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపే భరత్, గుడాల రాంబాబు, ఆకుమర్తి గణేష్, నాలుగు మండలాల ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబతుల చంద్రశేఖర్, మెర్త చిట్టిబాబు, పురం హరీష్, పెదపాటి సుధాకర్, దారా ఏసురత్నం, పిట్ట అరుణ్, తుమ్మల కిషోర్, గున్నూరు లాజర్, అరుగుల చంటి, మద్దా నరసింహ, చిగురుపల్లి రాజు, సాదే చంటిబాబు, కట్టు నాని, గుడాల చిట్టిబాబు, మోర సత్తిబాబు, మూరా చిరంజీవి, పిట్ట మధు, రేగుల దొరబాబు, సైనం శ్రీను, స్వామి, సాంబత్తుల రాజేష్, తదితరులు పాల్గొన్నారు

## జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న, ఎమ్మెల్యే రాపాక



రాజోలు డిసెంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి.:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మల్కిపురం మండలం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను బుధవారం రాజోలు నియోజకవర్గం చింతల మోరి బీచ్ నగర్ వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు రాపాక వరప్రసాద్ పాల్గొన్నారు.బుధవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజును పరిష్కరించుకుని, రాజోలు శాసనసభ్యులు రాపాక వరప్రసాద్ ఆధ్వర్యంలో చింతలమోరి బీచ్ వద్ద ఉన్న వైయస్సార్ మరియు అంబేద్కర్ విగ్రహాల వద్ద రాజోలు నియోజకవర్గ పార్టీ నాయకులు పుట్టినరోజు కేకును ఏర్పాటు చేసారు. తదుపరి ఎమ్మెల్యే రాపాక చేతుల మీదుగా పుట్టిన రోజు కేకును కట్ చేయించారు. తదుపరి ఎమ్మెల్యే తో నాయకులంతా జగన్మోహన్ రెడ్డి కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన సీఎం జగనన్న పుట్టిన రోజు వేడుకలు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. డిసెంబర్ 21 (ప్రజా పాలన ప్రతినిధి. )జనహృదయ నేత... పల్నాడు జిల్లా ప్రదాత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గౌరవ శాసనసభ్యుల డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలోని భువన చంద్ర టౌన్ హాల్లో... ఘనంగా నిర్వహించారు.సీఎం జగన్ జన్మదినం సందర్భంగా రక్తదానం చేయడానికి భారీగా తరలి వచ్చిన విద్యార్థి లోకంతో టౌన్ హాల్ కిక్కిరిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్త దాన శిబిరాన్ని గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి.. సీఎం కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వికలాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ, పేదలకు బట్టల పంపిణీ, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## జగనన్న జన్మదినం పిల్లలందరికీ పండుగ దినం: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ జన్మదినం పిల్లలందరికీ పండుగ దినం అని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు, ఈరోజు జగ్గంపేట మానసికంగా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల భవితా స్కూల్ నందు జగన్మోహన్ రెడ్డి జన్మదినం సంధర్భంగా పిల్లలతో కేక్ కట్ చేయించి వేడుకలు నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి విద్యకు ప్రాధాన్యత నిస్తూ నాడు నేడు ద్వారా స్కూల్స్ అభివృద్ధి పరుస్తూ, ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ ద్వారా విద్యను అందిస్తూ, అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, ఫీజు రి అంబర్స్మెంట్ ద్వారా ఉచిత విద్యను అందిస్తూ, యూనిఫామ్స్, షూస్,పుస్తకాలు ఉచితంగా అందిస్తూ పిల్లల భవిష్యత్తు కు బంగారు బాటలు వేస్తున్నారని, అందుకని ఆయన జన్మదినం పిల్లలకు పండుగ దినం అన్నారు. పిల్లలు జగన్ మామయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలలో కో ఆప్షన్ మెంబెర్ జాన్ వెస్లీ, ఎంపీటీసీలు ఆకుల శ్రీధర్, చెరుకూరి జయరాజు, మర్రిపాక నాయకులు సతీష్, నీలపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## 8వ తరగతి పిల్లలకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి,జిల్లా కలెక్టర్ శివ శంకర్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 21 (ప్రజా పాలన ప్రతినిధి)పల్నాడు జిల్లా కేంద్రంలోని నరసరావుపేట పట్టణంలో గల భువన చంద్ర టౌన్ హాల్ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన... 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ట్యాబ్లు పంపిణీ చేశారు. అనంతరం సచివాలయం సిబ్బంది వారు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేశారు. సీఎం పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన 50కేజీల భారీ కేక్ ను కట్ చేసి .. విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గోకవరంలో ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 21 :తూర్పుగోదావరి జిల్లా మండల కేంద్రమైన గోకవరంలో బుధవారం సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటిబాబు తొలిత పాత బస్టాండ్ సెంటర్లో గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ వారి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అలాగే స్థానిక ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్ దివ్యాంగులకు అవసరమైన సైకిలు ఇతర పరికరాలు పంపిణీ చేశారు. వికలాంగులకు భోజనాలు వడ్డించారు. సభలో ఎమ్మెల్యే చంటిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కింది అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు వారికి కావలసిన ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదలకు అందించిన సంక్షేమ పథకాల కంటే మరిన్ని అదనపు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటిబాబు వైఎస్ఆర్సిపి కార్యకర్తల సమక్షంలో జగన్ పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జడ్పిటిసి దాసరి శ్రీ రంగ రమేష్, పార్టీ మండల కన్వీనర్ పాటి రాంబాబు, వైసిపి సీనియర్ నాయకులు దాసరి తమన్న దొర, సుంకర రమణ, గుల్లా ఏడుకొండలు, వరసాల ప్రసాద్, చింతల అనిల్ కుమార్, నరాల శెట్టి నరసయ్య, గజింగం సత్తిబాబు, దాసరి సతీష్, వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ నాయకుడు ఇబ్రహీంను హత్య చేసిన నిందితులను అరెస్ట్ చేసి కుటుంబానికి న్యాయం చేయాలి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 21 (ప్రజా పాలన ప్రతినిధి)మైనార్టీ నాయకుడు ఇబ్రహీం ను హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని ఇబ్రహీం కుటుంబానికి న్యాయం చేయాలని తెలుగుదేశం పార్టీ నర్సరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారంనరసరావుపేటలో మైనార్టీ నాయకుడు ఇబ్రహీం మృతదేహంతో టీడీపీ నేతలు ఆందోళన చేపట్టారు.అంబేద్కర్ విగ్రహం వద్ద ఇబ్రహీం మృతదేహంతో నిరసన.నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో ఆందోళనకు దిగిన టీడీపీ,మైనార్టీ శ్రేణులు.ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని, హంతకులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.కలెక్టర్ వచ్చి సమాదానం చెప్పాలని నినాదాలు చేశారు.తమ కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యుల డిమాండ్. ఈ సందర్భంగా ఇన్చార్జ్ అరవింద్ బాబు మాట్లాడుతూ ఈ హత్య ప్రభుత్వ హత్యానని అన్నారు వైసిపి గుండాలు ఇబ్రహీం ను అన్యాయంగా చంపారని అన్నారు దోషులను వెంటనే అరెస్ట్ చేయాలని లేకుంటే ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. మొన్న మాచర్ల తెలుగుదేశం పార్టీ నాయకులు పై ఇళ్లపై దాడి చేశారని ఈరోజు నరసరావుపేటలో ముస్లిం మైనార్టీ నాయకుడైన ఇబ్రహీం ను దారుణంగా హత్య చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు ముస్తాక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డిజన్మదిన సందర్భం బాపట్ల వైసిపి నాయకులు రోగులకు పండ్లు పంపిణీ



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్ 21. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన సందర్భంగా బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అదేశాలమేరకు బావట్ల నియోజకవర్గ వైయస్సార్సీపి సీనియర్ నాయకులు చేజర్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బాపట్ల ఏరియా వైద్యశాల రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగినది తదనంతరం బదురుల పాఠశాలలో కేక్ కట్ చేసి పిల్లలకు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇనగలూరి మాల్యాద్రి ఇమ్మడిశెట్టి శ్రీనివాస్ జాలి రామిరెడ్డి ఆడే కేథరిన్ రాజు గునిమిని బులిరెడ్డి సీకే నాయుడు వెంకటేశ్వర్ రెడ్డి అంకిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముసలారెడ్డి బోయిన్ శ్రీను శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## నిష్పక్షపాత విచారణ జరిపి.. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 21 (ప్రజా పాలన ప్రతినిధి)నరసరావుపేట పట్టణంలోని కర్ణాటక బ్యాంక్ వద్ద జరిగిన హత్యపై గౌరవ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి స్పందించారు. ఇబ్రహీం హత్యకు గురవ్వడం దురదృష్టకరం అన్నారు. హత్య ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఇబ్రహీం మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. దీనిపై పోలీసులు విచారణ చేస్తున్నారని.. వాస్తవాలు త్వరలోనే తెలుస్తాయని అన్నారు. 2018 ఆఖరులో అంజుమన్ కాంప్లెక్స్.. టీడీపీ హయాంలో కూల్చడం జరిగిందని.. దాని ఫలితంగా 72 మంది జీవనోపాది కోల్పోయారు అని అన్నారు. నాడు అంజుమన్ కాంప్లెక్స్ స్థలాన్ని తాను కూడా పరిశీలించడం జరిగిందన్నారు. అందరికి నాడే హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అప్పటికే ఆ స్థలం, మసీదు పై కేసులు నడుస్తున్నాయన్నారు. అప్పుడు సామరస్యంగా మాట్లాడి అందరికి నచ్చజెప్పడం జరిగిందన్నారు . మసీదు నిర్మాణం కూడా.. ఖాజా వలీ మాస్టర్ , తాము, మరికొంత మంది పెద్దలతో కలిసి నిర్మాణం చేయడం జరుగుతుందిని అన్నారు. కాంప్లెక్స్ లో షాపులు కూడా ఎవరైతే నష్టపోయారో వారికే ఇవ్వడం జరుగుతుంది అన్నారు. వక్ఫ్ బోర్డ్ నుంచి కొంత సహకారం తీసుకోని పూర్తిగా.. ప్రభుత్వ నిబంధనలకు లోబడి చేయడం జరుగుతుంది అన్నారు. మసీదుపై ఎలాంటి స్టే లేదని తేల్చిచెప్పారు. నాడు సామరస్యంగా అందరికి నచ్చజెప్పినా.. నేడు కాంప్లెక్స్ పై కొందరు కోర్టుకు వెళ్లడం జరిగిందన్నారు. మసీదు స్థలాన్ని ఆక్రమించి కాంప్లెక్స్ కడుతున్నాం అనడంలో వాస్తవం లేదని అన్నారు. స్టే తెచ్చిన వారితో మాట్లాడి 72 మందికి న్యాయం చేసే కార్యక్రమం చేయడానికి ప్రయత్నిస్తున్నామని అన్నారు.

## ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు



పి గన్నవరం డిసెంబర్21 ప్రజాపాలన ప్రతినిధి,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా పి.గన్నవరం నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు పలు కార్యక్రమాలను నిర్వహించారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమాల వివరాలు ఇలా! మొదటగా మామిడికుదురు మండలం అప్పనపల్లి బాల బాలాజీ దేవస్థానంలో సీఎం గారి పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే సమయంలో సాకావారి పేటలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. తదుపరి మామిడికుదురు మండలం మొగలికుదురు అనాథ ఆశ్రమంలో కొండేటి ఫౌండేషన్ వారి ద్వారా భోజనాలు పంపిణీ చేశారు. నాల్గవ కార్యక్రమంగా పి.గన్నవరం మండలం అక్విడేట్ వద్ద ఉన్న స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డివిగ్రహం వద్ద కేక్ కట్ చేసి పి. గన్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలను నాటారు. మరియు కొండేటి ఫౌండేషన్ ద్వారా పి.గన్నవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో రోగులకు పాలు పళ్ళు,బ్రెడ్ లు పంపిణీ చేశారు. తరువాత పి.గన్నవరం మండలం, నరేంద్రపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి నరేంద్రపురం గురుకుల పాఠశాలలో డిజిటల్ లైబ్రరీని ఓపెన్ చేశారు. ఆరోవదిగా అంబాజీపేట మండలం అంబాజీపేట మార్కెట్ యార్డులో భారీ కేక్ కట్ చేసి మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. చివరి గా అయినవిల్లి మండలం విలస లెప్రసీ హాస్పిటల్లో రోగులకు భోజనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్నటువంటి నాలుగు మండలాల లో ఉన్న ప్రజాప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పోలీస్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే నిరుద్యోగులకు న్యాయం చేయాలి: ఏ ఐ వై ఎఫ్ ఏరియా కార్యదర్శి గుండాల హర్ష



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి)ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా అయిన స్పందించి పోలీస్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఏ ఐ వై ఎఫ్ ఏరియా కార్యదర్శి గుండాల హర్ష అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడంతో నిరుద్యోగులు హర్షిస్తున్నారని,కానీ కేంద్ర ప్రభుత్వంతో సహా తమిళనాడు ప్రభుత్వం,పక్కనే ఉన్న తెలంగాణ ప్రభుత్వం వయోపరిమితిని పెంచడం జరిగిందని,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఐదు సంవత్సరాలు వయోపరిమితిని పెంచాలని డిమాండ్ చేశారు. వయోపరిమితి పెంచడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి నష్టం లేదని,వేల మంది నిరుద్యోగులు అర్హులై న్యాయం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గాలి నాగరాజు, కాసా సురేష్, గుండాల హర్ష , రాము తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు మండల తెలుగు యువత అధ్యక్షులు గుండా శివప్రసాద్..



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 21: రాష్ట్రంలో మహిళలు పై జరుగుతున్న దాడుల్లో ఏపి దేశం లోనే,మొదటి స్థానం లో ఉందని కేంద్రం ప్రకటించడం, వైసిపి ప్రభుత్వానికి సిగ్గు చేటని, మండల తెలుగు యువత అధ్యక్షుడు గుండా శివప్రసాద్.ఒక ప్రకటనలో ఆరోపించారు.ప్రస్తుతం ఏపిలో వైసిపి ప్రభుత్వంలో అత్యాచారాలు 22% ఉంటే,మహిళలు పై దాడులు 15%ఉన్నాయని,మహిల ఆత్మగౌరవానికి భంగం కలిగించే,కేసులు 31% పెరిగినట్లు కేంద్రం ప్రకటించడంతో, వైసిపి ప్రభుత్వ పని తీరు రాష్ట్రం లోనే కాకుండా, దేశం లో కూడా పోయిందని,ఎద్దేవా చేశారు.మహిళలు పై 4,340,అత్యాచారాలు ,8,406 ఆత్మగౌరవానికి సంభందించిన ఉదంతాలు,18,883 సాధారణ దాడులు జరిగినట్లు సాక్షాత్తు కేంద్ర ప్రకటించిందంటే,వైసిపి ప్రభుత్వం చేత కాని తనం వల్ల రాష్ట్ర పరువు పోయిందని,ఇది చాలదన్నట్లు దిశా చట్టం మేమే గొప్పగా అమలు చేస్తున్నట్లు సిగ్గు లేకుండా గొప్పలు చెప్పుకోవడం మానుకోవాలని,ఇప్పటికైనామహిళలకు రక్షణ కల్పించే చర్యలు చేపట్టాలని శివప్రసాద్ హితవు పలికారు.

## లైఫ్‌స్టైల్ ఈ సీజన్‌లో అత్యంత ఎదురుచూస్తున్న విక్రయాలను ప్రకటించింది




గుంటూరు,ప్రజాపాలన డిసెంబర్ 21, లేటెస్ట్ ట్రెండ్‌ల కోసం భారతదేశంలోని ప్రముఖ ఫ్యాషన్ డెస్టినేషన్ లైఫ్‌స్టైల్, ఈరోజు నుండి ప్రత్యక్ష ప్రసారం చేయబోతున్నట్లు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సేల్‌ని ప్రకటించింది. లైఫ్‌స్టైల్ సేల్‌లో షాపింగ్ చేసే కస్టమర్‌లు టాప్ ఫ్యాషన్ బ్రాండ్‌లలో సరికొత్త స్టైల్స్‌పై 50% వరకు తగ్గింపును పొందవచ్చు.లైఫ్‌స్టైల్ సేల్ మీకు లెవీస్, వెరో మోడా, మేబెల్‌లైన్, జాక్ అండ్ జోన్స్, పెపే, మెలాంజ్, కప్పా, వాన్ హ్యూసెన్, మరియు, బిబా, స్కెచర్స్, కోడ్, ఫోర్కా, అలెన్ సోలీ, బాగ్గిట్, టైటాన్, ఫాసిల్ వంటి అత్యుత్తమ భారతీయ మరియు అంతర్జాతీయ బ్రాండ్‌లను అందిస్తుంది , క్యాట్‌వాక్ మరియు మరెన్నో తిరుగులేని ఆఫర్‌ల దుస్తులు, అందం, గడియారాలు, సువాసనలు, పాదరక్షలు, హ్యాండ్‌బ్యాగ్‌లు మరియు ఉపకరణాలు ఆకర్షణీయమైన ధరలకు లభిస్తాయి కాబట్టి దుకాణదారులు తమ వార్డ్‌రోబ్‌ను సీజన్‌లో తప్పనిసరిగా కలిగి ఉండాల్సిన అవసరం ఉంది.ఐసిఐసిఐ,వన్ కార్డ్ క్రెడిట్ కార్డ్ హోల్డర్‌లకు కూడా ప్రత్యేక ఆఫర్ ఉంది.

## జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ అడబాల రామాంజనేయులు



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.: కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ అడబాల రామాంజనేయులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి జన్మదిన పురస్కరించుకునిస్కూల్ పిల్లల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో అడబాల రామాంజనేయులు మాట్లాడుతూ జ్యోతుల చంటిబాబు గారి ఆదేశాల మేరకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు స్కూల్ పిల్లల మధ్య జరగడం ఎంతో సంతోషదాయకమని సంక్షేమ ఫలాలు రాష్ట్ర ప్రజలందరికీ అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ప్రజల అంతా కూడా మళ్లీ జగన్మోహన్ రెడ్డి సీఎం కావాలని కోరుకుంటున్నారని. ప్రజలు కావలసిన ముఖ్యమైన విద్య నాడు నేడు, వైద్యం ఇలాంటి ఎన్నో మెరుగుపరిచిన ఘనత ముఖ్యమంత్రివర్యులు దేని నని ఆయన తెలియజేసారు. స్కూల్ పిల్లలు సచివాలయం సిబ్బంది ఉపాధ్యాయులు వైయస్సార్ సిపి నాయకులు అందరూ కలిసి జగన్ సార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ అడబాల సత్యనారాయణ, వార్డ్ మెంబర్లు, మామిడాల పద్రాజు,ధారా వెంకటరమణ,మేడిపోయిన అమ్మాజీ,రాయుడు జ్యోతి,ఎస్సీ ఎస్టీ జిల్లా అధ్యక్షులు సాదే నరేంద్ర,చాట్ల బాలాజీ,పోతిరెడ్డి గంగాధర్,కంద స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ తలారి వెంకటరమణ, కర్నాకుల రామార్జునుడు, కర్నాకుల విష్ణు ఉపాధ్యాయులు వైసిపి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తిరుపతి జిల్లా సర్వ సభ్య సమావేశం





తడ మండలం న్యూస్ , ప్రజాపాలన న్యూస్.(డిసెంబర్21).తడ మండలం ప్రధాన కేంద్రంలోని ఏపీ టూరిజం లో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తిరుపతి జిల్లా సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. దీనిని ముఖ్యంగా అవనీతి సభ్యులను తొలగించి వారి స్థానంలో నూతన జిల్లా ప్రెసిడెంట్ గా జడ్డా చంద్రశేఖర్,జిల్లా వైస్ ప్రెసిడెంట్. కన్నబాకం.మునిరత్నం(కాద లురు)నియమించి,ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ బుల్లెట్.రవి గారు, రాష్ట్ర కో కన్వీనర్ లక్ష్మీకాంత్ గారు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్. జింకా. భవాని గారు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రమేష్ బాబు,తడ మండలం ప్రెసిడెంట్ గోపి,బలయ్యపల్లి.దాము మండల ప్రెసిడెంట్,ఏర్పేడు మండల ప్రెసిడెంట్ రాజులపాళ్యం.రమేష్, మెరిం. చంద్రశేఖర్, బి ఎన్ కండ్రిగ మండలము. ప్రెసిడెంట్ రమణయ్య, చిత్తూరు జిల్లా దనాజయ నాయుడు గారు,మరియు ఎన్ హెచ్ ఆర్ సి కుటుంబం సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## జగన్ జన్మదిన వేడుకలు



ప్రజాపాలన న్యూస్ ఏర్పేడు ప్రతినిధి (డిసెంబర్ 21). ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి 50 వ జన్మ దినం సందర్భంగా ఏర్పేడు లోని వై యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర జన్మదిన కేకును ఘనంగా కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఇందులో మండల ఇంఛార్జి గున్నేరు . కిషోర్ రెడ్డి,వైస్.ఎంపీపీ జమల్ల.శ్రీనివాసులు,సర్పంచల సంఘం అధ్యక్షుడు నల్లపాల్యం.శివయ్య,గ్రామ సర్పంచ్ లు కార్యకర్తలు.అందారు పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## రమణారావు ఆధ్వర్యంలో సిఎం జగన్ పుట్టినరోజు వేడుక



ఉప్పలగుప్తం డిసెంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి.అమలాపురం నియోజకవర్గ సీనియర్ వైఎస్సార్ సిపి నాయకులు,మరియు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు ఆధ్వర్యంలో సిఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను బుదవారం ఘనంగా నిర్వహించారు. బుధవారం రమణారావు స్వగ్రామమైన ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి పంచాయితీ జగ్గరాజుపేటలో ఆయన అభిమానులు పుట్టినరోజు కేక్ కట్ చేసి పాఠశాలలోని విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం: ఎమ్మెల్యే చంటిబాబు



గోకవరం ప్రజాపాలన డిసెంబర్ 21: ప్రజా సమస్యని తెలుసుకొని వాటిని పరిష్కార కోసమే గడపగడపకు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అనే కార్యక్రమంని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు బుధవారం సాయంత్రం మండల కేంద్రమైన గోకవరంలో గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జ్యోతుల చంటి బాబు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోకవరంలోని అచ్చి పేట గన్నిరెడ్డి వారి వీధి సూర్య కళ్యాణ మండపం మీదుగా మండల కార్యాలయం వరకు చేరుకుని ప్రజల నుండి వారి ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు అంతేకాకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు ఏ విధంగా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటిబాబు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు జెడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్ మండల పార్టీ మండల కన్వీనర్ పాటి రాంబాబు టౌన్ కన్వీనర్ చింతల అనిల్ గోకవరం గ్రామ పంచాయతీ కార్యదర్శి టంకాల శ్రీనివాసరావు పలువురు గ్రామ సచివాలయం సిబ్బంది డ్వాక్రా యానిమేటర్లు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు: గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. డిసెంబర్ 21 (ప్రజా పాలన ప్రతినిధి)వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలోని భువనచంద్ర టౌన్ హాల్లో క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు . గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి సమక్షంలో జరిగిన ఈ వేడుకల్లో ఎమ్మెల్యే చేతుల మీదుగా వివిధ డినామినేషన్లకు చెందిన పాస్టర్లకు బట్టలు పంపిణీ చేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కేక్ కట్ చేసి కోవత్తులు వెలిగించి.. యేసు క్రీస్తును స్మరించుకున్నారు. అనంతరం అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుశీల్ కుమార్ కందుల ఎజ్రా, న్యాయవాది మల్లెల అశోక్ , నేలటూరి మురళి, పంగులూరి విజయ్ కుమార్, మంద మార్కు, సుధీర్, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న గొట్టిముక్కల రామకృష్ణ



పల్నాడు జిల్లా .నరసరావుపేట. డిసెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి): వైయస్. ఆర్. పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పద్మశాలీయ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొట్టిముక్కల రామకృష్ణ ఆధ్వర్యంలో వందలాదిమంది యువకులు బైక్ ర్యాలీగా వెళ్ళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో చేపట్టిన అనేక కార్యక్రమాలలో పాల్గొని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరొక్కమారు ముఖ్యమంత్రి గా కొనసాగడం కోసమే మనము అందరమూ ముఖ్యమంత్రి గారి ప్రభుత్వ పధకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రాబోయే ఎన్నికల్లో వై. యస్ ఆర్ పార్టీ కి ఘన విజయం సాధించేవరకు ప్రతి ఒక్కరూ పనిచేయాలి అని కోరారు.

## మల్టీస్పెషాలిటీ హాస్పటల్ ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట డిసెంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి: ప ట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గరలో స్మైల్ మల్టీ స్పెషా లిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో టిడిపి జాతీయ కోశాధికారి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారుఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, వార్డ్ కౌన్సిలర్లు పాల్గొన్నారు

## విమల భాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు



జగ్గయ్యపేట డిసెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన ని పురస్కరించుకొని పట్టణంలో సామినేని వేములభాను మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగాకేకును కట్ చేసి జగన్మోహన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగా విమాలభాను జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరం నందు రక్తదాత లకు పండ్లను పంపిణీ చేశారు,అనంతరం పలు స్కూ ల్లో నందు క్రీడలు పోటీల్లో గెలుపొందిన విజేతలకు న గదు బహుమతులను అందజేశారుఅనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు మన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేశారని,అన్ని సంక్షే మ పథకాలు మహిళలకే అందిస్తున్నారని,మహిళల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డని అన్నా రు,ఇల్లు లేని ప్రతి ఒక్కరికి సొంతింటి కలను నెరవేర్చ డమే కాకుండా ఇళ్ల పట్టాను సైతం మహిళల పేరు మీ ద రిజిస్ట్రేషన్ చేసే ఇవ్వడం గొప్ప విశేషం అని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా కౌన్సిల ర్లు, మండల సమైక్య అధ్యక్షురాల్లు,పెద్ద ఎత్తున మహి ళ లు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



చందర్లపాడు డిసెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధిము ఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినోత్స వా న్ని పురస్కరించుకొనివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి వైఎస్ జగన్ కు శు భాకాంక్షలు తెలిపిన శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అనంతరం 29 మంది రైతులకు – లబ్ధి దారులకు చందర్లపాడు విశా ల సహకార పరపతి సం ఘం ద్వారా రూ. 1.49 కోట్ల రుణాల చెక్కులను ఎమ్మెల్సీ పం పిణీ చేశారు ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూరైతు పక్షపాతి ము ఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డని తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కస్తాల పున్నమ్మ , జ డ్పిటిసి ముక్కపాటి నరసింహారావు , మండల కన్వీ నర్ కందుల నాగేశ్వరరావు , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెలగపూడి వెంకటేశ్వరరావు , నాయకులు యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్ , సొసైటీ అధ్యక్షు లు రాయల జానకి రామయ్య , జిల్లా మహిళా సమా ఖ్య అధ్యక్షురాలు శాఖమూరి కృష్ణకుమారి , షేక్ లాల్ సా తదితరులు పాల్గొన్నారు

## వైఎస్ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తితో జగనన్న అడుగులు: ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట డిసెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి ము ఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన ప్రభుత్వ వై పు సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో ఘనంగా ని ర్వహించారు ఈ సందర్భంగా స్థానిక ఉ క్కుకళా వేదిక నందు ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని అయ న,వారి సతీమణి విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సా మినేని విమలభాను,యువ నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు ప్రారంభించారుఈ సం దర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఏర్పాటుచే సిన రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించ డం సంతోషదాయకమని అన్నారు,రక్తాన్ని దానం చే యడం అంటే మరొకరి ప్రాణాన్నికాపాడటమేనని ,అ న్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని అలాంటి దానా న్ని చేయడానికి ముందుకు వచ్చిన దాతలను పేరుపే రునా అభినందించారుఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,పట్టణ మున్సి పల్ కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు,వివిధ గ్రామాల ము ఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నా రు.

## కారంపూడి మండలంలో వాడవాడలా జగన్ జన్మదిన వేడుకలు



కారంపూడి...డిసెంబర్21..ప్రజాపాలన.. ప్రతినిధి...పట్టణంలోని బస్టాండ్ సెంటర్ లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో వాడవాడల ఘనంగా నిర్వహించారు ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి భారీ ర్యాలీ తో బస్టాండ్ కు చేరుకొని రాష్ట్ర వైఎస్ఆర్సిపి యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు అనంతరం భారీ కేక్ కట్ చేశారు నరసరావుపేట రోడ్ లోని సుద్ధ గుంతల కాలనీలో వైఎస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వాడవాడల పిన్నెల్లి వెంకట్రామరెడ్డి జగన్ జన్మదిన వేడుకలు సందర్భంగా సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శ్రీనివాసరెడ్డి, జడ్పిటిసి షేక్ షఫీ సీనియర్ నాయకులు షేక్ అక్బర్ కారంపూడి సర్పంచ్ రామౌత్ ప్రమీల భాయ్ తేజ నాయక్, కొమ్ము చంద్రశేఖర్ బొమ్మన అల్లయ్య, ఎంపిటిసి షేక్ ఆరిఫ్ వేముల లింగయ్య, మిత్తింటి సాంబశివరావు, కొత్త బ్రహ్మేశ్వర రావు కోటేశ్వరరావు, సూరె సుబ్రహ్మణ్యం కరాలపాటి పెద్ద సుబ్బారావు, ప్రభుత్వ వైద్యాధికారి దుర్గారావు, పాతూరి రామిరెడ్డి, అశం విజయభాస్కర్ రెడ్డి, మరియు వాలంటీర్లు, అభిమానులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ పట్టణ మహిళా సమైక్య టూ టౌన్ డీఎల్ఎఫ్ అధ్యక్షురాలు ఫాతిమా ఆధ్వర్యంలో సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు



పల్నాడు జిల్లా. నరసరావుపేట .డిసెంబర్ 21 (ప్రజా పాలన ప్రతినిధి)పేదల పాలిట ఆశా కిరణం పేదల ఆరాధ్య దైవం వైయస్ రాజశేఖర్ రెడ్డి ముద్దుబిడ్డ మన సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు శ్రీ శ్రీ పట్టణ సమైక్య బిల్లింగ్ లో మహాత్మా గాంధీ పట్టణ మహిళా సమైక్య టూ టౌన్ టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు ఎస్ డి ఫాతిమా ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. టౌన్ హాల్లో గౌరవనీయులు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ నిర్వహించిన సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలలో పాల్గొనడం జరిగింది .ఈ కార్యక్రమానికి లో సి ఎం ఎం ఉమర్ , సీఈవోలు షేక్ నూర్జహాన్ , బాపట్ల భూదేవి , ప్రశాంతి , మహిళా నాయకురాలు శేషమ్మ , మాల మహానాడు కన్వీనర్ మల్లెల అనిలా , టిఎల్ఎఫ్ సెక్రటరీ బాజీ , వైస్ ప్రెసిడెంట్ గోగుల శంకరం , జాయింట్ సెక్రెటరీ షకీలా , ట్రెజరీ మందపాటి మేరమ్మ ఎస్ ఎల్ ఎఫ్ ఓ బి లు ఆర్ పి లు ఈ వేడుకల ను ఘనంగా నిర్వహించినారు.

## అంతర్జాతీయ పర్వతారోహకుడు త్రిపుర సుంద ర రావు మృతికి సంతాపం తెలిపిన గూడూరు సీతామహాలక్ష్మి...





విశాఖపట్నం(ప్రజాపాలన ప్రతినిధి )::సావిత్రి భాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ యొక్క ట్రస్టీ మెంబర్ గా, అఖిల భారత శరీర అవయవ దాతల సంఘం ముఖ్య కార్యకర్త గా, అంతర్జాతీయ పర్వతారోహకుడిగా,విశాఖ ట్రెక్కింగ్ స్పోర్ట్స్ అధ్యక్షుడు, మురళి నగర్ వాకర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యుడు ,స్నేహ సంధ్య, ప్రేమ సమాజం,అమరావతి సాహితీ సంస్థ..మున్నగు యెన్నో సేవా సంస్థలకు పెద్ద దిక్కుగా, తలలో నాలుకలా వ్యవహరించిన ఒక గొప్ప నిరంతర సేవా తత్పరుడు ,దయగల వృక్షం ఏర్పాటు ద్వారా నిరుపేదల పాలిట కల్పవృక్షం గా పేరు ప్రఖ్యాతులు సంపాదించిన ఆప్తుడు కుప్పిలి త్రిపుర సుంద ర రావు అకస్మాత్తుగా దూరం కావటం తమకు తీరని లోటు అన్నారు ఎపి పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఇంచార్జి గూడూరి సీతామహాలక్ష్మి. ఆ మహోన్నత సేవా మూర్తి కి వినమ్రత తో జోహార్లు అర్పిస్తున్నట్లు ఆమె తెలిపారు...

## కల్లోల జీవితాలు గ్రంధాన్ని ఆవిష్కరించిన గూడూరి సీతామహాలక్ష్మి...





విశాఖపట్నం (ప్రజాపాలన ప్రతినిధి ):సాహితీవేత్తలు వేములపల్లి మోహనరావు,పి.వి. కృష్ణారావు లు కలిసి రచించిన కల్లోల జీవితాలు అనే కథలు,నవలల సంపుటి అయిన గ్రంధావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమం లో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఎపి ఇంచార్జి గూడూరి సీతామహాలక్ష్మి ఇరువురు సాహితీ వేత్తలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు వేములపల్లి మోహనరావు,పి.వి. కృష్ణారావు ల సాహిత్య ప్రతిభను, సమాజాన్ని, మనుషుల జీవితాలను వారిరువురు వ్యక్తీకరించే తీరును కొనియాడారు.ఇరువురూ కలిసి మనో విజ్ఞానాన్ని మేళవిస్తూ అనేక కథలూ,వ్యాసాలూ రాశారన్నారు. అవన్నీ అపురూపమైనవని,గొప్ప స్నేహితులుగా ఉన్నారన్నారు.2021 లో వేములపల్లి మోహనరావు కాలం చెందినా ఇంకా ఆయన పేరుతో అమెరికా లో స్థిరపడిన పి.వి. కృష్ణారావు కొనసాగించడం విశేషం అని గూడూరు సీతామహాలక్ష్మి తెలిపారు.

## ఆసుపత్రులు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలి: ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను




జగ్గయ్యపేట డిసెంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి పట్ట ణంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన నూతనంగా ఏర్పా టు చేసిన స్మైల్ హాస్పిటల్ ను ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభిం చారుఅనంతరం ఉ దయభానుమాట్లాడుతూ రోజు రోజుకు విస్తరిస్తున్న పట్టణంలో నూతనంగా మరొక హాస్పటల్ ప్రారంభించడం ఆనందదాయకం అన్నా రు. ఏదైనా పెద్ద జబ్బులు వచ్చిన ప్రమాదాలు జరిగిన విజయవాడ ఆపై నగరాలకు మరియు పక్కనున్న తె లంగాణ రాష్ట్రం ఐన హైదరాబాద్ లేదా ఖమ్మం వెళ్ళ వలసి వస్తుందని కానీ నేడు మన జగ్గయ్యపేటలో అన్ని ఆధునిక సౌకర్యాలతో కూడిన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు మే లు జరుగుతుందని తెలిపారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రికి దివ్యాంగులు అంటే చిన్న చూపు



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్ 21: కొత్త జిల్లాల్లో దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయని జగన్మోహన్ రెడ్డి,బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో పత్రిక ప్రకటన జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కొత్త జిల్లాలు ప్రకటన చేసి 8 నెలలు అవుతున్నా కూడా ఆ ఒక్క జిల్లాలో దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయాలని ఎంతవరకు ఏర్పాటు చేయలేదు రాష్ట్ర ముఖ్యమంత్రి కి దివ్యాంగులు అంటే అంత చిన్న చూపు అంటరానితనం చూపిస్తున్నాడు అదే బాటలో నడుస్తున్న బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి కూడా దివ్యాంగుల పైన చిన్నచూపు అంటరానితనం చూయిస్తూ ఉన్నాడు బాపట్ల జిల్లాని అన్ని శాఖలు కార్యాలయాలు ఏర్పాటు చేశామని చెప్తూ ఉన్నారు ఇంతవరకు బాపట్ల జిల్లాలో దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయలేదు వెంటనే బాపట్ల జిల్లాలో దివ్యంగుల సంక్షేమ శాఖ కార్యాలయం ఏర్పాటు చేయాలని చెప్పి జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు డిమాండ్ చేయడమైనది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కంది వెంకటరెడ్డి గంటా నాగమల్లేశ్వరరావు దేవి రెడ్డి శ్రీనివాసరావు షేక్ సుభాని వీర్రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జగన్ మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ డిసెంబర్ 21 ప్రజాపాలనప్రతినిధి పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమం త్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పు రస్కరించుకొని శాసనమండలి సభ్యులు డాక్టర్ మొం డితోక అరుణ్ కుమార్ మొక్కలు నాటారు , అనంత రం పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి ము ఖ్యమంత్రి వైఎస్ జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తె లిపారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్క లు పెంచడం వల్ల ఆరోగ్యకరమైన- ఆనందకరమైన జీ వితం గడపవచ్చని ,మొక్కలు నాటడం వల్ల పర్యావ రణ కాలుష్యాన్ని నియంత్రించడంతోపాటు స్వచ్ఛ మైన ప్రాణవాయువు పొందవచ్చని చెప్పారు , మొక్క లు నాటకం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు అవగాహన కలిగించాలని ఉపాధ్యాయులకు సూచిం చారుఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ డాక్టర్ జయరాం ,ఏఈ ఫణి శ్రీనివాస్ ,పాఠశాల ప్రధా నోపాధ్యాయులు రాంబాబు నాయక్ ,పట్టణ అధ్య క్షులు దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి , మహమ్మద్ మస్తాన్ ,మండవ పిచ్చయ్య, చల్లా బ్రహ్మం ,గుడివాడ సాంబ శివరావు, పాకాలపాటి కిరణ్ , అమరయ్య ,రాము , దుర్గారావు తదితరులు పాల్గొన్నారు

# సినిమాస్కోప్

## ‘పుష్ప 2’ హడావుడి లేదంటున్న బన్నీ.. అదే టార్గెట్



అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో రూపొంది గత ఏడాది డిసెంబర్ లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన పుష్ప సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. సంచలన విజయాన్ని నమోదు చేసిన పుష్ప సినిమా కలెక్షన్స్ అందరిని ఆశ్చర్యపర్చాయి. పుష్ప భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో పుష్ప 2 ను అంతకు మించి అన్నట్లుగా రూపొందించే పనిలో సుకుమార్ పడ్డాడు. పుష్ప 1 విడుదలకు ముందే పుష్ప 2 సినిమా యొక్క కథ సిద్ధం అయ్యింది. అంతా అనుకున్నట్లుగా జరిగి ఉంటే పుష్ప 2 సినిమా ఈ ఏడాది ఫిబ్రవరిలోనే చిత్రీకరణ ప్రారంభం అయ్యి ఈ నెలలో ప్రేక్షకుల ముందుకు వచ్చి ఉండేది. కానీ పుష్ప 1 స్థాయిని మించేలా పుష్ప 2 ఉండాలనే పట్టుదలతో అల్లు అర్జున్ ఉన్నాడట. అల్లు అర్జున్ పుష్ప సినిమా తో పాన్ ఇండియా స్థాయిలో మంచి గుర్తింపు దక్కించుకున్నాడు. పుష్ప 2 తో అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాలని బన్నీ భావిస్తున్నాడట. అందుకే స్క్రిప్ట్ కే ఏకంగా దాదాపుగా పది నెలల సమయం ను సుకుమార్ కు బన్నీ ఇచ్చాడనే వార్తలు వస్తున్నాయి. తాజాగా 18 పేజెస్ సినిమా యొక్క ప్రీ రిలీజ్ వేడుకలో పాల్గొన్న బన్నీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. పుష్ప 2 విషయంలో సుకుమార్ ను తొందరపెట్టను అన్నాడు. అంతే కాకుండా పుష్ప 2 సినిమాను పాన్ ఇండియా స్థాయిలో కాకుండా అంతకు మించి ఉండేలా ప్లాన్ చేస్తున్నాం అన్నాడు. భారీ ఎత్తున బడ్జెట్ తో ఈ సినిమాను నిర్మిస్తున్నారని తెలుస్తోంది.

## ‘లవ్ టుడే’ హిందీలో ఎవరు చేస్తున్నారు?



ఈ మధ్య కాలంలో తెలుగులో డబ్బింగ్ సినిమాలు ఊహించని విధంగా సంచలనాలు సృష్టిస్తున్నాయి. పేరు తెలియని స్టార్స్ సినిమాలు కూడా తెలుగులో రికార్డు స్థాయి వసూళ్లని రాబడుతున్నాయి. ఇటీవల ‘కాంతార’ తరువాత ఉన్నంతలో రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టిన తమిళ డబ్బింగ్ మూవీ ‘లవ్ టుడే’. జయం రవితో ‘కోమాలి’ మూవీని తెరకెక్కించి దర్శకుడిగా తొలి ప్రయత్నంలోనే మంచి పేరు తెచ్చుకున్నప్రతీప్ రంగనాథన్ తనే హీరోగా నటించి తెరకెక్కించిన మూవీ ఇది. ఈ కథ పట్టుకుని ఎంతో మంది చుట్టూ తిరిగి చీత్కారాలు ఎదుర్కొన్న ప్రదీప్ రంగనాథన్ చివరికి ఏజీఎస్ ఎంటర్ టైన్ మెంట్స్ వారిని ఒప్పించి తనే హీరోగా డైరెక్టర్ గా ఈ మూవీని రూపొందించాడు. నవతరం ఆలోచనలని వారి ప్రేమ కథల్ని ఆధారంగా చేసుకుని నేటి సమాజంలో సెల్ ఫోన్ పోషిస్తున్న పాత్రని కూడా కల్లకు కట్టినట్టుగా చూపించి సరికొత్త కథని ఈ మూవీతో ప్రదీప్ రంగనాథన్ అవిష్కరించాడు. తమిళంలో ఎలాంటి అంచనాలు లేకుండా తక్కువ థియేటర్లలో విడుదలై ఈ మూవీ అక్కడ సంచలన విజయం సాధించింది. కేవలం రూ. 5 కోట్ల బడ్జెట్ తో నిర్మించిన ఈ మూవీకి తమిళనాట పెద్దగా థియేటర్లు ఇవ్వలేదు. మేకర్స్ కూడా అత్యంత తక్కువ థియేటర్లలో రిలీజ్ చేశారు. మౌత్ టాక్ సూపర్ బయటికి రావడంతో ఒక్కసారిగా తమిళనాట భారీ స్థాయిలో ఈ మూవీకి థియేటర్లు పెరిగాయి. దీంతో ఊహించని విధంగా ఈ మూవీ రూ. 100 కోట్లు కలెక్ట్ చేసి ట్రేడ్ వర్గాలని షాక్ కు గురిచేస్తోంది. తెలుగులో ఈ మూవీని దిల్ రాజు రిలీజ్ చేశారు. తొలి రోజు నుంచే బాక్సాఫీస్ వద్ద ఈ మూవీ ఆధిపత్యాన్ని చూపించింది. భారీ వసూళ్లని రాబట్టి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది.

## ‘అవతార్ -2’ దెబ్బకి డిస్నీ షేర్లు ధమాల్!

‘అవతార్-2’ దెబ్బకి డిస్నీ షేర్ల పతనం మొదలైందా? ‘ది వే ఆఫ్ వాటర్’ రిలీజ్ కి ముందే క్షీణ దశలో షేర్లు రిలీజ్ తర్వాత ఒక్కసారిగా పతనం పరాకాష్టకు చేరుతోందా? అంటే అవుననే టాక్ వినిపిస్తుంది. ‘అవతార్-2’ నిర్మాణం సహా డిస్ట్రిబ్యూషన్ లో భాగమైన డిస్నీ హాట్ స్టార్ కీలక భాగస్వామిగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే ‘అవతార్ -2’ బ్రేక్ ఈవెన్ వసూళు సాధ్యమేనా? అన్న నేపథ్యంలో మార్కెట్ లో డిస్నీ షేర్లపై ప్రభావం పడింది. ఆ సంస్థ షేర్లు భారీగా పతనం అవ్వడమే ఇందుకు సూచిగా కనిపిస్తోంది. ఏకంగా 52 వారాల డౌన్ లెవల్కి ‘డిస్నీ’ షేర్లు పడిపోవడం గమనార్హం. వాస్తవానికి



సినిమా రిలీజ్ కి ముందే డిస్నీ షేర్ల పతనం మొదలైంది. తాజాగా రిలీజ్ తర్వాత ఏకంగా ‘అవతార్-2’ పుర్ఫార్మెన్స్ మీద బేస్ అవ్వడంతో ప్రతికూల ప్రభావం చూపుతుంది. పెట్టుబడి దారులంతా గుండె గుప్పిట్లో పెట్టుకోవాల్సిన పరిస్థితులు దాపరించాయి. మరి ఈ ఫేజ్ నుంచి బయట పడటం అంత సులభం కాదు. వసూళ్లు అనుకూలంగా ఉంటే షేర్ల పరంగా ప్రతకూలత తగ్గే అవకాశం ఉంటుంది. లేదంటే భారీగా నష్టాలు తప్పవని ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆ మధ్య ‘బ్రహ్మాస్త్ర’ సినిమాకు డివైడ్ టాక్ రాగానే పీవీఆర్ సంస్థ షేర్లు ఒక్కసారిగా పడిపోయిన సంగతి తెలిసిందే. రెండు రోజుల పాటు భారీ ఓపెనింగ్స్ సాధించినా అటుపై ఒక్కసారిగా థియేటర్లు వెలవెలబోయాయి. దీంతో మార్కెట్లో షేర్ విలువ డౌన్ అయింది. ఇప్పుడు అవతార్ ది అదే పరిస్థితి. అయితే అవతార్-2 వసూళ్లు పెరిగే అవకాశం ఉందని గెస్సింగ్స్ వినిపిస్తున్నాయి. భారత్ లో సినిమాకి ఆదరణ బాగానే ఉంది. పైగా వరల్డ్ వైడ్ క్రిస్మస్ హాలీడేస్ కూడా ఉన్నాయి. దీంతో ఈ పదిరోజులు సినిమాకి ఇండియా సహా పలు దేశాల్లో వసూళ్లు భారీగా ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది.

## సక్సెస్ పడ్డ ఏ ఒక్క యంగ్ డైరెక్టర్ ని వదలని సూపర్ స్టార్!

తమిళ్ సూపర్ స్టార్ రజినీకాంత్ సాలిడ్ సక్సెస్ ను దక్కించుకోక ఏళ్లు గడుస్తోంది. సూపర్ హిట్ కోసం సూపర్ స్టార్ యంగ్ అండ్ ట్యాలెంటెడ్ దర్శకుల వెంట పడుతున్నాడు. అందులో భాగంగానే పా రంజిత్.. కార్తీక్ సుబ్బరాజు.. నెల్సన్ దిలీప్ వంటి వారితో సినిమాలు చేశాడు.. ఇంకా చేస్తూనే ఉన్నాడు. తాజాగా రజినీకాంత్ దృష్టి యంగ్ సెన్సేషనల్ డైరెక్టర్ ప్రదీప్ రంగనాథన్ పై పడిందని తెలుస్తోంది. జయం రవి తో కోమలి సినిమాను తెరకెక్కించి సూపర్ హిట్ దక్కించుకున్న ప్రదీప్ రంగనాథన్ మూడు సంవత్సరాల గ్యాప్ తీసుకుని ఇటీవల లవ్ టుడే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చిన విషయం తెల్సిందే. తమిళం లో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న లవ్ టుడే ను తెలుగు లో దిల్ రాజు డబ్ చేసి విడుదల చేసిన విషయం తెల్సిందే. తెలుగు లో కూడా లవ్ టుడే కి పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. ఒక యూనిక్ సబ్జెక్ట్ తో సినిమాను చేసి మంచి విజయాన్ని సొంతం చేసుకున్న ప్రదీప్ రంగనాథన్ కు రజినీకాంత్ నుండి పిలుపు వచ్చినట్లుగా సమాచారం అందుతోంది. మంచి కథను రెడీ చేస్తే రజినీకాంత్ డేట్లు ఇచ్చేందుకు ఓకే చెప్పాడట. లైకా ప్రొడక్షన్స్ వారు వీరిద్దరి కాంబోలో సినిమా ను నిర్మించేందుకు సిద్ధం అయ్యారనే వార్తలు కూడా వస్తున్నాయి. మొత్తానికి ప్రదీప్ రంగనాథన్ యొక్క స్థాయి అమాంతం పెరిగి పోయింది. రజినీకాంత్ తో సినిమా చేసి సక్సెస్ దక్కించుకుంటే పాన్ ఇండియా స్థాయిలో ప్రదీప్ కు స్టార్ డమ్ దక్కడం ఖాయం. లవ్ టుడే సినిమా తో ఇప్పటికే పాన్




ఇండియా స్థాయిలో మంచి పాపులారిటీని సొంతం చేసుకున్న ఈ యువ దర్శకుడు కచ్చితంగా రజినీకాంత్ తో ఒక భారీ సినిమా ను తీస్తాడేమో చూడాలి. రజినీకాంత్ ప్రస్తుతం చేస్తున్న సినిమా పూర్తి అయిన తర్వాత ఈ సినిమా ఉండే అవకాశం ఉంది. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే వచ్చే ఏడాది ప్రథమార్ధంలో సినిమా ప్రారంభం అయ్యి ద్వితీయార్థం చివర్లో సినిమాను విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి.

## చెర్రీ-బన్నీ కజిన్స్ తో సీక్రెట్ శాంటా ఓ లుక్కేయండి



సంస్కృతి సాంప్రదాయాలను కాపాడటం .. కుటుంబ అనుబంధాలను పెంపొందించడం నేటి అధునాతన ప్రపంచంలో అత్యావశ్యకం. బిజీ జీవితంలో పండుగలు పబ్బాల వేళ ఇంటిల్లిపాదీ ఒకచోట కలిసి సందడి చేస్తే అంతకుమించిన ఆనందం ఇంకేం ఉంటుంది. మెగావృక్షం (మెగాస్టార్) నీడలో పెరిగిన స్టార్ కిడ్స్ అంతా ఓచోట చేరి సందడి చేసేందుకు ఎప్పుడూ ఆసక్తిగా ఉంటారు. సంక్రాంతి- దసరా-వినాయక చవితి- రాఖీ- క్రిస్మస్ .. ఇలా పండగ ఏదైనా కానీ ఆ రోజు మెగా హీరోలు తమ అనుకూలతను షెడ్యూళ్లను బట్టి ఓ చోట కలిసి సెలబ్రేషన్ చేసుకునేందుకు ఆసక్తిగా ఉంటారు. మెగా- అల్లు కుటుంబాలు కలిసే పండుగలను జరుపుకుంటాయి. ఈసారి మెగా కజిన్స్ అంతా సీక్రెట్ శాంటా కోసం ఓ చోట చేరారు. క్రిస్మస్ ని పురస్కరించుకుని సీక్రెట్ శాంటా వేడుకకు చెర్రీ-బన్నీ జోడీ స్పెషల్ ప్లాన్ తో ముందుకు వచ్చారు. ఈ వేడుక ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి. ఇందులో చెర్రీ- బన్ని జోడీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారని ఫోటో ఫ్రేమ్ చెబుతోంది. ఈ పండగలో రామ్ చరణ్- అల్లు అర్జున్ వరుణ్ తేజ్-సాయి ధరమ్ తేజ్- వైష్ణవ్ తేజ్-అల్లు శిరీష్ పాల్గొన్నారు. ఆడపడుచుల్లో ఉపాసన రామ్ చరణ్- స్నేహ అర్జున్ - సుస్మిత- శ్రీజ- నిహారిక తదితరులు బోలెంత ఫన్ ని ఆస్వాధించారు. సీక్రెట్ శాంటా అనేది బంధుమిత్రులు బహుమతుల ను సీక్రెట్ గా(ఎవరికి ఎవరు ఏం ఇస్తున్నారో ముందే తెలియదు) పంచుకునే ఆసక్తికర ఈవెంట్. అందరూ ఒక సమూహంగా ఏర్పడి దీనిని సెలబ్రేట్ చేయాలి. ప్రతి సభ్యుడు బహుమతిని అందించడానికి అజ్ఞాతంగా మరొక సభ్యుడిని కేటాయించాలి. మెగా కజిన్స్ అందరూ ఇందులో పాల్గొని కానుకలను ఎక్స్ ఛేంజ్ చేసుకున్నారు.. అదంతా బోలెడంత ఫన్నీ ఈవెంట్ గా మారింది. తాజాగా మెగా శాంటా ఈవెంట్ ఫోటోని ఉపాసన కొణిదెల తన ఇన్ స్టాలో షేర్ చేయగా వైరల్ గా మారింది. మెగా ఈవెంట్ గ్రాండ్ సక్సెసైంది. మెగా హీరోలంతా ఓచోట చేరి చేసిన సందడి ఇప్పుడు అభిమానులకు కన్నుల పండుగగా మారింది. ఇక ఈ ఫోటోగ్రాఫ్ ని సునిశితంగా పరిశీలిస్తే.. రామ్ చరణ్ తన ఫేవరెట్ పెట్ రైమ్ ని చేత్తో పట్టుకుని ఫోజిచ్చాడు. ఉపాసన బేబి బంప్ కనిపిస్తోంది. రామ్ చరణ్- ఉపాసన దంపతులు తమ మొదటి సంతానం గురించి ఎంతో ఆనందంగా వేచి ఉన్నారు. మెగాస్టార్ స్వయంగా ఈ శుభవార్తను అభిమానులకు చేరవేయడంతో సంబరాలు మిన్నంటాయి. చెర్రీ-ఉపాసన ఇరు కుటుంబాల్లో ఈ క్రిస్మస్ నిజంగా ఆనందాన్ని తెచ్చిందని చెప్పాలి. వచ్చే క్రిస్మస్ నాటికి చరణ్- ఉపాసన దంపతుల ఇంట్లో కొత్త అతిథి సందడిని చూడవచ్చు.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com